### నీలగిరి నిత్యపద్యం
ఆటవెలది

తీయనైనపండ్లు తినుచును కోయిల
రాగమెత్తుచుండు రమ్యముగను
చెడినపండ్లు తినుచు చెవులకు చేటుగా
కేకలేయునంట కాకి జూడు

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు, కవి



RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.



సంచిక : 170 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | గురువారం | 25-9-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00




# భగ్గుమన్న లద్దాఖ్

## లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా డిమాండ్

- ఉద్రిక్తంగా మారిన ఆందోళన
- పోలీస్ కాల్పుల్లో నలుగురు మృతి
- 30 మందికి గాయాలైనట్లు అధికారులు వెల్లడి

**శ్రీనగర్ సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ లేహ్ నగరంలో చేపట్టిన నిరసన కార్యక్రమాలు హింసాత్మకంగా మారాయి. ఆందోళనకారులు, భద్రతా దళాలకు మధ్య జరిగిన ఘర్షణల్లో నలుగురు మృతి చెందారు. మరో 30 మందికి గాయాలైనట్లు అధికారులు వెల్లడించారు. అయితే, పోలీసులు జరిపిన కాల్పుల్లోనే నలుగురు యువకులు మృతిచెందారని, గాయపడిన వారి సంఖ్య ఎక్కువ ఉందని -మిగతా 2 లో



## ఉరి తీస్తున్నారంటేనే అత్యవసర కేసు

- మిగతావేవీ అత్యసవరంగా పరిగణించం
- సుప్రీం కోర్టు స్పష్టీకరణ

**న్యూఢిలీ**
అత్యవసర విచారణకు సంబంధించి దాఖలు చేసిన ఓ పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం అసహనం వ్యక్తంచేసింది. ఎవరినైనా ఉరి తీస్తున్నారంటే తప్ప మరే కేసునూ అదేరోజున అత్యవసరంగా విచారించబోమని జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం స్పష్టం చేసింది. న్యాయమూర్తులపై ఉండే ఒత్తిడి, పని గంటల గురించి ఎవరైనా ఆలోచిస్తున్నారా? అని ప్రశ్నించింది. తాము ఎన్ని గంటలు నిద్రపోతున్నామో తెలుసా? అంటూ ఆగ్రహం వ్యక్తంచేసింది. బుధవారం ధర్మాసనం అత్యవసర జాబితా కోసం కేసులను పరిశీలిస్తున్న నేపథ్యంలో శోభా గుప్తా అనే న్యాయవాది ఓ పిటిషన్‌ను న్యాయస్థానానికి అందజేశారు. రాజస్థాన్‌లోని ఒక నివాసగృహాన్ని ఈరోజు వేలం వేయనున్నారని.. ఈ రోజు విచారణ జరపకపోతే ఇల్లు -మిగతా 2 లో

# గ్రూప్ 1 మెయిన్స్ ర్యాంకర్లకు ఊరట

## పునఃమూల్యాంకన ఆదేశాలపై స్టే

- సింగిల్ జడ్జి ఉత్తర్వులు రద్దు చేసిన ధర్మాసనం
- అక్టోబర్ 16కు విచారణ వాయిదా



**హైదరాబాద్ సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
గ్రూప్-1 పరీక్షలను రద్దు చేయాలని సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై హైకోర్టు స్టే విధించింది. ఈ అంశంలో టీజీపీఎస్సీకి హైకోర్టులో ఊరట లభించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై హైకోర్టు డివిజన్ బెంచ్ స్టే విధించింది. గ్రూప్-1 నియామకాలు చేపట్టుకోవచ్చని స్పష్టం చేసింది. అనంతరం తదుపరి విచారణను వచ్చేనెల 16కి వాయిదా వేసింది.గ్రూప్-1 తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకింగ్స్‌ను రద్దు చేస్తూ ఇటీవల సింగిల్ బెంచ్ తీర్పు వెలువరించింది. మెయిన్స్ జవాబు పత్రాలను -మిగతా 2 లో





## ఆర్టీసీలో ఏఐ వినియోగం

- మరింత వేగంగా సేవలకు నిర్ణయం
- ఏఐ వినియోగం కోసం ప్రత్యేక టీమ్ ఏర్పాటు
- ఆర్టీసీ యాజమాన్యానికి మంత్రి పొన్నం అభినందన

**హైదరాబాద్,సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తమ సేవలను మెరుగు పరుచుకునేందుకు ఆర్‌టిసి మరో గొప్ప అడుగు వేసింది. అన్ని రంగాలను ప్రభావితం చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను విస్తృతంగా వినియోగించాలని నిర్ణయించింది. తమ ఉత్పాదకత పెంపు, సిబ్బంది పనితీరు, ఆరోగ్య స్థితి పర్యవేక్షణ, ఖర్చుల తగ్గింపు, రద్దీకి అనుగుణంగా సర్వీసుల ఏర్పాటుతో పాటు- సేవలను మరింత ప్రజానుకూలంగా తీర్చిదిద్దడమే ఈ నిర్ణయానికి ప్రధాన ఉద్దేశం. దేశంలోనే తొలిసారిగా ఎఐ వినియోగించిన ప్రజా రవాణా సంస్థగా తెలంగాణ ఆర్‌టిసి నిలిచింది. ఎఐ ప్రాజెక్టు అమలుకు హన్స ఈక్విటీ- పార్ట్‌నర్స్ ఎల్ఎల్‌పి అనే సంస్థ ఆర్‌టిసికి తోడ్పాటు- అందిస్తోంది. సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యం, ప్రణాళికాబద్ధమైన అమలు వ్యూహాలను -మిగతా 2 లో



## లష్కరే తోయిబా టెర్రరిస్ట్ అరెస్ట్..!

- పహల్గాం ఉగ్రవాదులకు ఆయుధాల సరఫరా..

**న్యూఢిల్లీ**
పహల్గాంలోని బైసరన్ లోయలో పర్యాటకులను పొట్టనబెట్టుకున్న ఉగ్రవాదులకు సహకరించిన వ్యక్తి పోలీసులకు చిక్కాడు. కశ్మీర్‌కు చెందిన మొహమ్మద్ యూసుఫ్ కటారియాను బుధవారం జమ్ముకశ్మీర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కుల్గాం ప్రాంతానికి చెందిన ఇతడు పహల్గాం దాడికి పాల్పడిన ది రెసిస్టెంట్ ఫ్రంట్ ముష్కరులకు కటారియా ఆయుధాలు సమకూర్చాడు. ఇతడిని లష్కరే తోయిబా ఉగ్రవాదిగా గుర్తించారు పోలీసులు. దాదాపు ఐదు నెలలుగా టెర్రరిస్టులకు సాయం చేసిన వ్యక్తి కోసం వెతుకుతుకున్న పోలీసులు ఎట్టకేలకు కటారియాను పట్టుకున్నారు. అతడిని 14 రోజులు తమ కస్టడీలోకి తీసుకున్నారు.కటారియా కాంట్రాక్ట్ ఉద్యోగం చేస్తున్నాడు. అంతేకాదు స్థానికంగా పిల్లలకు పాఠాలు కూడా చెబుతుంటాడు. కొన్ని నెలల క్రితమే అతడికి ఉగ్రవాదులతో సంబంధాలు ఏర్పడ్డాయి. కుల్గాం అటవీ మార్గంలో టెర్రరిస్టు గ్రూప్‌ల కార్యకలాపాలకు కటారియా సహకరించాడు. అలానే పహల్గాంలోని -మిగతా 2 లో

## బీహార్‌కు కేంద్రం వరాల జల్లు

- ఎన్నికల దృష్ట్యా పలు ప్రాజెక్టులకు ఆమోదం
- రూ. 6వేల కోట్ల విలువైన రైల్వే, రహదారి అభివృద్ధి ప్రాజెక్టులు
- దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 5023 ఎంబీబీఎస్ సీట్ల పెంపు
- కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అసెంబ్లీ ఎన్నికల వేళ బిహార్‌పై కేంద్ర ప్రభుత్వం వరాల జల్లు కురిపించింది. రాష్ట్రంలో సుమారు రూ. 6వేల కోట్ల విలువైన రైల్వే, రహదారి అభివృద్ధి ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. దీంతో పాటు దేశవ్యాప్తంగా వైద్యవిద్య సీట్ల పెంపునకు కేంద్రం ఆమోద ముద్ర వేసింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ- సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలకు సంబంధించిన వివరాలను కేంద్ర -మిగతా 2 లో



# బీహార్ ఎన్నికలతో మోడీ పాలనకు ముగింపు

## అభివృద్ధి, సంక్షేమాన్ని కోరుకుంటున్న ప్రజలు

- నితీశ్ కుమార్‌ను భారంగా భావిస్తున్న బిజెపి
- ఎన్‌డిఎలో తారాస్థాయికి అంతర్గత కలహాలు
- కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఖర్గే

**పాట్నా, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అవినీతి పాలన ముగింపునకు నాంది పలుకుతాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. బిహార్ ప్రజలు బీజేపీ రెలిజియస్ పోలరైజేషన్‌పై ఏమాత్రం ఆసక్తిగా లేరని, అభివృద్ధి, సంక్షేమంతో కూడిన రాజకీయాలను కోరుకుంటున్నారని చెప్పారు. బిహార్‌లోని ఎన్డీయేలో అంతర్గత కలహాలు చాలా స్పష్టంగా కనిపిస్తున్నా యని, ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌ను ఒక భారంగా బీజేపీ భావిస్తోందని అన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల వ్యూహాన్ని ఖరారు చేసేందుకు, ఓట్ చోరీ అంశంపై బీజేపీని మరింత ఇరకాటంలో పెట్టే విషయమై చర్చించేందుకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం బిహార్ రాజధాని పాట్నాలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయమైన సదాకత్ ఆశ్రమంలో బుధవారంనాడు -మిగతా 2 లో



## మున్నేరుకి రిటైనింగ్ వాల్ నిర్మాణం

- రూ 525.36 కోట్ల వ్యయంతో పనులు
- ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న మంత్రి పొంగులేటి


2 లో

## బుల్డోజర్ న్యాయంపై ఆదేశాలివ్వడం సంతృప్తినిచ్చింది

### సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్



**న్యూఢిల్లీ -**
బుల్డోజర్ న్యాయంపై ఆదేశాలివ్వడంతో తనకు ఎంతో సంతృప్తి కలిగిందని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ చెప్పారు. ఈ తీర్పు వెనుక మానవతావాద అంశం కూడా ఉందన్నారు.కుటుంబంలో ఒకరు నేరస్థుడైనంత మాత్రానికి ఆ కుటుంబంలోని అందరినీ వేధించరాదన్నారు. మంగళవారం జరిగిన సుప్రీంకోర్టు న్యాయవాదుల అకడమిక్ గ్రూప్ 269వ ఫ్రైడే గ్రూప్ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. -మిగతా 2 లో

## గిగ్ వర్కర్లకు ద్రోహం చేసిన కాంగ్రెస్

- ఎన్నికల ముందు హామీ ఇచ్చి ఇప్పుడు మోసం
- వారి సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం
- గిగ్ వర్కర్లకు కేటీఆర్ భరోసా



**హైదరాబాద్**
గిగ్ వర్కర్స్‌కు కాంగ్రెస్ పార్టీ తీరని ద్రోహం చేసిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ అన్నారు. అభయ హస్తం డిక్లరేషన్‌లో గిగ్, ప్లాట్‌ఫాం కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రచారంలో గిగ్ వర్కర్స్ కోసం ప్రత్యేక డిక్లరేషన్ విడుదల చేసిన కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చాక వారిని పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్స్ యూనియన్ సభ్యులు బుధవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిశారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా అమలు చేయడం లేదని అన్నారు. గిగ్ వర్కర్స్‌కు అండగా ఉంటామన్న కేటీఆర్... వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని నిలదీస్తామని చెప్పారు. కాంగ్రెస్ హామీ -మిగతా 2 లో

## బీజేపీ క్రమంగా బలపడుతోంది

- అన్ని ఎన్నికల్లోనూ విజయం సాధిస్తాం
- జూబ్లీహిల్స్ ఎన్నికల్లోనూ మనదే విజయం
- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు

2 లో



# భగ్గుమన్న లద్దాఖ్

(మొదటి తరువాయి)

ఆందోళనకారులు ఆరోపించారు. లద్దాఖ్‌కు రాష్ట్ర హోదాతోపాటు- ఆరో షెడ్యూల్ పొడిగింపు డిమాండ్ చేస్తూ స్థానికంగా కొంతకాలంగా స్థానికంగా నిరసనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో సెప్టెంబర్ 10 నుంచి ఓ పదిహేను మంది ఆమరణ దీక్షకు దిగారు. ఇందులో ఇద్దరి పరిస్థితి విషమంగా మారడంతో సెప్టెంబర్ 23 సాయంత్రం వారిని ఆసుపత్రికి తరలించారు. ఈ నేపథ్యంలో లద్దాఖ్ అపెక్స్ బాడీ యువజన విభాగం తాజా నిరసనలకు పిలుపునిచ్చింది. ఈ క్రమంలోనే లేహ్ నగరంలో అనేక మంది వీధుల్లోకి వచ్చి ఆందోళన చేపట్టారు. వీరిని చెదరగొట్టేందుకు వచ్చిన భద్రతా దళాలపై ఆందోళనకారులు రాళ్లు రువ్వారు. స్థానిక భాజపా కార్యాలయానికి, పోలీసు వాహనాలకు నిప్పు పెట్టారు. ఒక్కసారిగా పరిస్థితులు హింసాత్మకంగా మారాయి. వీటిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించిన పోలీసులు ఫైరింగ్ చేశారు. అనంతరం లేహ్ జిల్లాలో నిషేధాజ్ఞలు విధించారు. లేహ్‌లో చోటు-చేసుకున్న హింసపై పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. శాంతియుతంగా చేపట్టిన నిరసనలు ఎలాంటి ఫలితాలు ఇవ్వకపోవడంతోనే యువత నిస్పృహ చెందారన్నారు. ఇవే తాజా ఘటనలకు దారితీశాయన్న ఆయన.. పలువురు యువకులు ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. కేంద్ర పాలిత ప్రాంతమైన లద్దాఖ్ కు రాష్ట్ర హోదా కల్పించాలనే డిమాండ్‌తో చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో పర్యావరణ ఉద్యమకారుడు సోనం వాంగ్‌చుక్ 15 రోజులుగా సాగిస్తున్న నిరాహార దీక్షను విరమించారు. రాష్ట్ర హోదా డిమాండ్ చేస్తూ లెహ్ నగరంలో పెద్ద ఎత్తున ఆందోళనకారులు బుధవారంనాడు రోడ్లపైకి వచ్చారు. పోలీసులతో ఘర్షణకు దిగడం, రాళ్లురువ్వడం, సీఆర్‌పీఎఫ్ వాహనంతో పాటు- బీజేపీ కార్యాలయానికి నిప్పుపెట్టడం వంటి హింసాత్మక చర్యలకు దిగడంతో తీవ్ర ఉద్రిక్తత తలెత్తింది. ఈ నేపథ్యంలో ఉద్యమం హింసాత్మక రూపు దాల్చడంతో తన నిరాహార దీక్షను విరమిస్తున్నట్టు- సోనం వాంగ్‌చుగ్ ప్రకటించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వీడియో పోస్ట్ చేశారు.

## ఉరి తీస్తున్నారంటేనే అత్యవసర కేసు

(మొదటి తరువాయి)

చేజారిపోతుందని పేర్కొన్నారు. అందువల్ల దానిపై అత్యవసర విచారణ జరపాలని సుప్రీంకోర్టును కోరారు. దీనిపై స్పందిస్తూ.. జస్టిస్ సూర్యకాంత్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఒకరి స్వేచ్ఛ ప్రమాదంలో ఉంటే తప్ప తాము అత్యవసరంగా విచారణ చేపట్టబోమని స్పష్టంచేశారు. అనంతరం ఇల్లు వేలం నోటీసు ఎప్పుడు జారీ చేశారని జస్టిస్ సూర్యకాంత్ న్యాయవాదిని అడిగారు. గత వారం వేలం నోటీ-సు జారీ చేశారని.. బకాయి ఉన్న మొత్తంలో ఇప్పటికే సగం చెల్లించారని లాయర్ కోర్టుకు తెలియజేశారు. దీంతో శుక్రవారం ఈ పిటిషన్‌ను జాబితాలో చేర్చాలని న్యాయమూర్తి సూచించారు.

## గ్రూప్ 1 మెయిన్స్ ర్యాంకర్లకు ఊరట

(మొదటి తరువాయి)

8 నెలల్లో పునఃమూల్యాంకనం చేయించాలని.. లేదంటే పరీక్షలను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని ఆదేశించింది. సింగిల్ బెంచ్ తీర్పుపై టీజీపీఎస్సీ డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేసింది. దీనిపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. పిటిషన్ విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకింగ్ లిస్ట్‌ను సింగిల్ బెంచ్ రద్దు చేసింది. మెయిన్స్ పత్రాలను పునఃమూల్యాంకనం చేయాలని ఆదేశించింది. 8 నెలల్లోపు చేయకపోతే మెయిన్స్ పరీక్షలు మళ్లీ నిర్వహించాలని స్పష్టం చేసింది. 2011లో గ్రూప్-1 నిర్వహించారు. ఆ తర్వాత 2022లో నిర్వహిస్తే సుప్రీంకోర్టు రద్దు చేసింది. 14 ఏళ్ల తర్వాత గ్రూప్-1 నియామకాలు జరుగుతున్నాయి. ఈ సమయంలో పక్రియను సింగిల్ బెంచ్ రద్దు చేసింది. తెలుగులో మెయిన్స్ జవాబులు రాసిన వారిపట్ల పక్షపాతం చూపించారనడానికి ఎలాంటి ఆధారాలు లేవని కోర్టుకు ఏజీ తెలిపారు. దీనిపై సీజే జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్ స్పందిస్తూ మాల్ ప్రాక్టీస్, పేపర్ లీక్‌లాంటి ఘటనలు ఏమైనా చోటు-చేసుకున్నాయా? పక్షపాతం చూపించారనడానికి ఏమైనా ఆధారాలున్నాయా?అని ఏజీని ప్రశ్నించారు. ఎలాంటి ఆధారాలు చూపించలేకపోయారని ఆయన తెలిపారు. ఏపీలో నిర్వహించిన గ్రూప్స్ పరీక్షల్లో తెలుగులో రాసిన అభ్యర్థులు తక్కువగా ఎంపికయ్యారని చెప్పారు. కోఠి మహిళా విశ్వవిద్యాలయంలో పురుషులకు వాష్‌రూమ్‌లు లేవని.. అందుకే ఆ రెండు కేంద్రాల్లో మహిళలకు మాత్రమే కేటాయించామని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దివ్యాంగులను దృష్టిలో ఉంచుకుని వాళ్లకు సమీపంలోని కేంద్రాలు కేటాయించామన్నారు. ప్రిలిమ్స్, మెయిన్స్‌కు వేర్వేరు హాల్ టికెట్లు- జారీ చేయడాన్ని సైతం తప్పుబట్టారని ఏజీ తెలిపారు. హాల్ టికెట్ల జారీ విషయంలో టీజీపీఎస్సీకి అధికారం ఉంటుందని.. పరీక్ష కేంద్రాల కేటాయింపును తప్పుబట్టలేమని సీజే అన్నారు. అనంతరం సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే విధిస్తూ డివిజన్ బెంచ్ ఆదేశాలు ఇచ్చింది. తుది తీర్పునకు లోబడే నియామకాలు ఉంటాయని సీజే జస్టిస్ ఏకే సింగ్ స్పష్టం చేశారు. డివిజన్ బెంచ్ స్టే విధించడంతో గ్రూప్-1 ర్యాంకర్లకు ఊరట లభించింది. ఈ తీర్పుతో పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

## లష్కరే తోయిబా టెర్రరిస్ట్ అరెస్ట్..!

(మొదటి తరువాయి)

బైసరన్ లోయలో ఏప్రిల్ 22వ తేదీన.. మతం ఏంటీ? అని అడిగి మరీ 25 మంది హిందూ పర్యాటకులను చంపేసిన ఉగ్రవాదులకు కతారియానే అన్నీ సమకూర్చాడు. అందుకే.. అతడిని విచారిస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశముంది.పహల్గాం దాడిలో పాల్గొన్న వాళ్లకు సామగ్రి సమకూర్చారని జూన్ నెలలో జాతీయ దర్యాప్తు సంస్థ ఇద్దరిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. జూలైలో భారత సైనికులు చేపట్టిన 'ఆపరేషన్ మహదేవ్' లో ముగ్గురు లష్కరే ప్రధాన ఉగ్రవాదులు సులేమాన్ షా, అఫ్గన్, జిబ్రాన్‌లు హతమయ్యారు. ఈ ముగ్గురు పహల్గాం దాడిలో పాల్గొన్నారని కేంద్ర మంత్రి అమిత్ షా పార్లమెంట్‌లో వెల్లడించారు.

## బీహార్ ఎన్నికలతో మోడీ పాలనకు ముగింపు

(మొదటి తరువాయి)

నిర్వహించారు. ఖర్గే అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నేత రాహుల్ గాంధీ, కోశాధికారి అజయ్ మాకెన్, ప్రధాన కార్యదర్శులు కేసీ వేణుగోపాల్, సచిన్ పైలట్, బిహార్ కాంగ్రెస్ చీఫ్ రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. శాశ్వత, ప్రత్యేక ఆహ్వానితులు, పార్టీ ముఖ్యమంత్రులు, పీసీసీ అధ్యక్షులు, సీఎల్పీ నేతలు హాజరయ్యారు. జాతీయంగా, అంతర్జాతీయంగా దేశం పెక్కు సవాళ్లు ఎదుర్కొంటున్న తరుణంలో సీడబ్ల్యూసీ సమావేశం జరుగుతోందని ఖర్గే ఈ సందర్భంగా అన్నారు. మోదీ, ఆయన ప్రభుత్వ దౌత్య వైఫల్యాల కారణంగానే అంతర్జాతీయంగా మనం సమస్యలను ఎదుర్కొంటున్నామని విమర్శించారు. మోదీ నా ఫ్రెండ్ అని చెప్పుకునే అమెరికా అధ్యక్షుడు ట్రంపే ఇప్పుడు ఇండియాను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. ఓటు చోరీ అంశాన్ని ప్రస్తావిస్తూ ఎన్నికల కమిషన్ నిష్పాక్షికత, పారదర్శకతపై ఆందోళనలు తలెత్తుతున్నాయని ఖర్గే అన్నారు. వివిధ రాష్ట్రాల్లో అవకతవకలను రాహుల్ లేవనెత్తుతుంటే వాటిని పరిష్కరించకుండా అఫిడవిట్లు సమర్పించాలని ఈసీ ఒత్తిడి తెస్తోందన్నారు. బిహార్ తరహాలోనే దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఓటర్లను తొలగించేందుకు ప్రస్తుతం కుట్ర జరుగుతోందని ఖర్గే ఆరోపించారు. ఓట్ చోరీ అంటే రేషన్, పెన్షన్, మెడిసన్, దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు, మైనారిటీలు, పేదల హక్కులను దొంగిలించడమేనని అన్నారు. ప్రజలు బహిరంగంగానే మోడీ తీరును ఎండగడుతున్నారని మండిపడ్డారు.

# ఆర్టీసీలో ఏఐ వినియోగం

(మొదటి తరువాయి)

అందించి, అన్ని డిపోల్లో సులభంగా అమలు జరిగేలా ఆ సంస్థ సహకరిస్తోంది. సంస్థలో ఎఐ వినియోగం కోసం ఒక ప్రత్యేక టీంను యాజమాన్యం ఏర్పాటు-చేసింది. సాంకేతిక పరిజ్ఞానంపై ఆసక్తి, అవగాహన ఉన్న అధికారులను గుర్తించి ఆ టీ-ంలో ప్రాధాన్యం ఇచ్చింది. ఎఐ వాడకంపై ఆ టీమ్‌కు హన్స ఈక్విటీ- పార్ట్‌నర్స్ శిక్షణ ఇస్తోంది. ఎఐ ప్రాజెక్టులో భాగంగా మొదట 40 వేల మంది సిబ్బంది ఆరోగ్య స్థితిని పర్యవేక్షిస్తున్నారు. గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ లో భాగంగా ఉద్యోగులకు చేసిన వైద్య పరీక్షల ఆధారంగా ఆరోగ్య పరిస్థితిని ఎఐ, మెషిన్ లెర్నింగ్ సహకారంతో అంచనా వేస్తున్నారు. మొదట పైలట్ ప్రాజెక్టుగా ఆరు డిపోల్లో అమలు చేయగా మంచి ఫలితాలు వచ్చాయి. ప్రస్తుతం అన్ని డిపోల్లోనూ ఈ ప్రాజెక్టును అమలు చేస్తున్నారు. త్వరలోనే ఎఐ ద్వారా ఆటోమెటిక్ షెడ్యూలింగ్‌ను సంస్థ ఎ÷-లాన్ చేస్తోంది. రోజు, తిథి, పండుగులు, వారాల్లో ఎఐ మెషిన్ లెర్నింగ్ సహకారంతో ప్రయాణికుల రద్దీని అంచనా వేసి ఆ మేరకు బస్సులను సంస్థ ఏర్పాటు- చేయనుంది. ఆర్‌టిసిలో ఎఐ ప్రాజెక్ట్ అమలు తీరు గురించి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఇటీ-వల రవాణా, బిసి సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్‌కి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంస్థ ఉన్నతాధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ఆర్‌టిసి ఎండి, విసి సజ్జనార్, ఆర్‌టిసి ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఆధునిక రవాణా అవసరాలకు అనుగుణంగా ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు- సంస్థను ఆర్థికంగా, సాంకేతికంగా బలోపేతం చేయడం కోసం 2021 నుంచే అమలు చేస్తున్న స్ట్రాటజిక్ డిప్లాయ్మెంట్ ప్లాన్ (ఎస్‌డిపి) కీలక పాత్ర పోషిస్తున్నదని ఆర్‌టిసి ఉన్నతాధికారులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రతి నెలా ఎస్‌డిపి సమీక్షా సమావేశాలను నిర్వహిస్తూ, స్వల్పకాలిక - దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్దేశిరచుకుని, వాటి అమలులో సంస్థ చురు-కై-న చర్యలు తీసుకుంటు-న్నదని వివరించారు. తమ పనితీరు మెరుగుపరచుకోడానికి ఎఐని వినియోగించుకోవడంపై మంత్రి పొన్నం ప్రభాకర్ సంతోషం వ్యక్తం చేశారు. ఆర్‌టిసి ఉన్నతాధికారుల కృషిని అభినందించారు.ప్రపంచంలో ప్రస్తుతం ఎఐ ప్రభావితం చేయని రంగమే లేదని, రవాణా వ్యవస్థలో మార్పులను గుర్తించి ప్రజల రవాణా అవసరాలకు అనుగుణంగా ఎఐని వినియోగించుకోవాలని భావించడం గొప్ప విషయమని ఆయన అన్నారు. ఈ ఎఐ ప్రాజెక్ట్ అమలుకు సమష్టిగా పనిచేసి ఆర్‌టిసి మరింత అభివృద్ధి సాధించేలా అధికారులందరూ కృషి చేయాలని సూచించారు. సంస్థ అభివృద్ధిలో భాగస్వాములుగా పనిచేస్తూ 2021 నుంచి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ఎస్‌డిపి అమలు, ఎఐ ప్రాజెక్ట్ రూపకల్పనలో విశేషంగా తోడ్పడిన హన్స ఈక్విటీ- పార్ట్‌నర్స్ ఎల్‌ఎల్‌పికి చెందిన త్రినాధబాబు, సునీల్ రేగుళ్లను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకంగా అభినందించి, సన్మానించారు. సంస్థను భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా బలోపేతం చేసేందుకే ఎఐ ప్రాజెక్టు అమలు చేస్తున్నామని ఆర్‌టిసి ఎండి సజ్జనార్ తెలిపారు. ఎఐ వినియోగం వల్ల సేవల్లో మరింత వేగం, కచ్చితత్వం, స్పష్టత ఉంటు-ందని ఆయన వివరించారు. ప్రయాణికుల అవసరాలు, ట్రాఫిక్ పరిస్థితులను బట్టి స్మార్ట్ షెడ్యూలింగ్ సాధ్యమవుతుందని చెప్పారు. ప్రజా రవాణా రంగంలో సాంకేతికతను వినియోగించి దేశంలోనే తొలి మోడల్‌గా టిజిఎస్ ఆర్‌టిసి నిలవడం గర్వకారణమని అన్నారు.ఈ సమావేశంలో సంస్థ ఈడీలు మునిశేఖర్, ఖుస్రోషా ఖాన్, వెంకన్న, రాజశేఖర్, సిటిఎం శ్రీదేవి, సిపిఎం ఉషాదేవి, సిఈఐటి శ్రీదేవి తదితర అధికారులు పాల్గొన్నారు.

# బీహార్‌కు కేంద్రం వరాల జల్లు

(మొదటి తరువాయి)

మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. బిహార్‌లో రైల్వేకు సంబంధించి రూ.2192 కోట్లతో భక్తియార్‌పుర్-రాజ్‌గిర్-తిలయ్యా డబ్లింగ్ పనులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇక సాహెబ్‌గంజ్-అరెరాజ్-బెతియా మధ్య రూ.3822 కోట్లతో 78.9 కి.మీ నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుతో రాజధాని పట్నా-బెతియా మధ్య కనెక్టివిటీ- మెరుగు పడుతుందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. వీటితోపాటు- దేశీయ నౌకా నిర్మాణం, సముద్ర రంగాల పునరుజ్జీవనానికి కేంద్రం ఆమోదం తెలిపింది. ఇందుకోసం రూ.69,725 కోట్ల ప్యాకేజీకి కేబినెట్ ఆమోదముద్ర వేసింది. దేశవ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైద్య కళాశాలలను బలోపేతం చేయడంలో భాగంగా కేంద్ర కేబినెట్ మరో నిర్ణయం తీసుకుంది. కొత్తగా 5వేల పీజీ సీట్లకు ఆమోదం తెలిపింది. వీటితోపాటు- కేంద్ర ప్రాయోజిత కార్యక్రమం మూడో ఫేజ్ కింద 2028-29 నాటికి ఇప్పటికే ఉన్న ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 5023 ఎంబీబీఎస్ సీట్లను పెంచాలని నిర్ణయించింది. ఈ పథకం అమలుకు సంబంధించి కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ పూర్తి మార్గదర్శకాలు జారీ చేయనుంది. దేశంలో పోస్ట్ గ్రాడ్యుయేట్, అండర్ గ్రాడ్యుయేట్ వైద్య విద్య సీట్లలో భారీ పెంపునకు కేంద్రమంత్రివర్గం ఆమోదం తెలిపింది. 5,023 ఎంబీబీఎస్ సీట్లను పెంచడానికి, ప్రస్తుత ప్రభుత్వ వైద్య కళాశాలల అప్‌గ్రేడ్ కోసం సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్ విస్తరణకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఫలితంగా దేశంలో వైద్య విద్య సామర్థ్యాన్ని గణనీయంగా పెంచేందుకు వీలవుతుంది సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్ 3వ దశ కింద ప్రస్తుత ప్రభుత్వ వైద్య కళాశాలల అప్‌గ్రేడేషన్ ద్వారా 5,000 కొత్త పోస్ట్‌గ్రాడ్యుయేట్ సీట్లు-, 5,023 ఎంబీబీఎస్ సీట్లు- పెంచేందుకు ఆమోదం తెలిపింది. తాజా మార్పులతో దేశవ్యాప్తంగా ఎంబీబీఎస్ సీట్లు- 1,18,190కి, పీజీ సీట్లు- 74,306కి చేరుకుంటాయి. మొత్తం రూ.15,034.50 కోట్ల బడ్జెట్ (2025-26 నుంచి 2028-29 వరకు)తో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తారు. ఇందులో కేంద్రం వాటా రూ.10,303.20 కోట్లు- కాగా.. రాష్ట్రాల వాటా రూ.4,731.30 కోట్లు. ఈ విస్తరణ వైద్యులు, స్పెషలిస్టుల సంఖ్యను పెంచి గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను మెరుగుపరుస్తుంది. ఇది విద్యార్థులకు మరిన్ని వైద్య వృత్తి అవకాశాలు, ఉద్యోగాలు సృష్టించడంతోపాటు- భారతదేశాన్ని సరసమైన ఆరోగ్య సేవల గ్లోబల్ హబ్‌గా మార్చుతుంది. ఇప్పటికే దేశంలో 808 మెడికల్ కళాశాలలో 1,23,700 ఎంబీబీఎస్ సీట్లు- ఉన్నప్పటికీ, డిమాండ్‌కు తగ్గట్టు సామర్థం పెంచడం అవసరమని ప్రభుత్వం గుర్తించింది.

# మున్నేరుకి రిటైనింగ్ వాల్ నిర్మాణం

**రూ 525.36 కోట్ల వ్యయంతో పనులు**

**ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న మంత్రి పొంగులేటి**



**ఖమ్మం,**

ఖమ్మం నగర ప్రజల వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారానికి రూ 525.36 కోట్ల వ్యయంతో మున్నేరుకి రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని ప్రజా ప్రభుత్వం చేపట్టింది. తెలంగాణలో విద్య, వైద్యం, వ్యవసాయ మార్కెటింగ్, వర్తక, వ్యాపార రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ఖమ్మం అగ్రగామిగా నిలుస్తుంది. అయితే ఖమ్మం నగరం మధ్య నుండి ప్రవహిస్తున్న మున్నేరు వాగు ప్రతి ఏటా వర్షాకాలంలో ఉధృతంగా పొంగి, పరిసర ప్రాంతాల ఇండ్లు, వర్తక , వ్యాపార సంస్థలు, పంటలు వరద ముంపునకు గురవుతున్నాయి. మారిన వాతావరణ మార్పుల ప్రభావం వల్ల వస్తున్న ఆకస్మిక వర్షాలు, క్లౌడ్ బస్ట్ లతో ప్రభుత్వ మౌళిక వసతులకు కూడా తీవ్ర నష్టం జరుగుతున్నది. పనులకు వెళ్ళిన వారు, ఇంటికి వచ్చి సామాన్లు, నిత్యావసరాలు సర్దుకునే వెసులుబాటు- లభించదు. దీనితో వందలాది కుటుంబాలు సర్వస్వం కోల్పోయి, కట్టు- బట్టలతో రోడ్డున పడుతున్నాయి. రోడ్లు ,విద్యుత్ స్తంబాలు, సబ్ స్టేషన్లు, పాఠశాల భవనాలు, తాగునీటి వసతు లు, పైపు లైన్లు , ఆరోగ్య కేంద్రాలు దెబ్బతింటు-న్నవి. రూరల్ మండలం లో పంటలు ముంపుకు గురవుతాయి. ఉదాహరణకు 2024 సెప్టెంబర్లో సంభవించిన క్లౌడ్ బస్ట్ తో మున్నేరుకు వచ్చిన ఆకస్మిక వరద ముంపుతో ప్రభుత్వ మౌలిక సదుపాయాలకు రూ. 757 కోట్ల నష్టం జరిగినట్లు- అధికారులు అంచనా వేశారు. వరద ముంపు ప్రాంతాల్లో ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి పర్యటించి, బాధిత కుటు-ంబాలను పరామర్శించారు. మున్నేరు వాగు రివిట్‌మెంట్ వాల్ పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మున్నేరు వాగుకు 5,863 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం నుండి గరిష్టంగా 10 వేల క్యుమెక్స్ వరద ప్రవహిస్తుంది. ఖమ్మం నగరం మధ్య నుండి ప్రవహిస్తున్న మున్నేరు వాగుకు ఎడమ వైపు డ్రైనేజ్ వ్యవస్థ ద్వారా 379 క్యూమెక్స్ , కుడి వైపు డ్రైనేజ్ వ్యవస్థ ద్వారా 605 క్యూమెక్స్ వరద డిశ్చార్జ్ అవుతుంది. పరివాహక ప్రాంతం, నగరం నుంచి వచ్చే వరద గరిష్ట స్థాయిని దృష్టిలో ఉంచుకుని, మున్నేరు వాగుకు రెండు వైపుల సిమెంట్ కాంక్రీట్ రక్షణ గోడ పనులను ప్రభుత్వం మంజూరు చేసింది.

# గిగ్ వర్కర్లకు ద్రోహం చేసిన కాంగ్రెస్

(మొదటి తరువాయి)

ఇచ్చినట్లు- గిగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు-, బీమాతో కూడిన సామాజిక భద్రత, సరైన వేతనాలతో పాటు- మరణించిన కార్మికులకు పరిహారం చెల్లింపు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ హామీల అమలు బాధ్యతను తీసుకుంటానన్న రాహుల్ గాంధీ, వీరి సమస్యలపై వెంటనే స్పందించాలన్నారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రజలకు సేవలు అందించిన గిగ్ వర్కర్లకు కాంగ్రెస్ ద్రోహం చేస్తోందని విమర్శించారు. గిగ్, ప్లాట్‌ఫాం కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తే భారత రాష్ట్ర సమితి పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని కేటీఆర్ తెలిపారు.గిగ్, ప్లాట్‌ఫారమ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకువస్తే బీఆర్‌ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని కేటీఆర్ తెలిపారు. కేవలం ఓట్ల కోసం హామీలు ఇచ్చి విస్మరించడం కాంగ్రెస్ పార్టీకి అలవా-టైపోయిందని, కాంగ్రెస్ కు చిత్తశుద్ధితో ఉంటే గిగ్ వర్కర్లకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. గిగ్ కార్మికుల సంక్షేమాన్ని కేవలం ప్రకటనలకే పరిమితం చేయకుండా, వారి భద్రత, గౌరవం, హక్కులను కాపాడటం ప్రభుత్వ నైతిక, రాజకీయ బాధ్యత అని కేటీ-ఆర్ స్పష్టం చేశారు. 'గిగ్ వర్కర్స్'కు కాంగ్రెస్ తీరని ద్రోహం చేసిందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ అన్నారు. అభయహస్తం డిక్లరేషన్‌లో గిగ్, ప్లాట్‌ఫారమ్ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే రేవంత్ సర్కార్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయిన గిగ్ వర్క్‌లంల్గ÷న అహ్మద్ బిన్ అబ్దుల్ ఖదర్, శ్యామ్ సుందర్, లొకుర్తి నరేశ్‌లకు ప్రభుత్వం ప్రకటించిన ...5 లక్షల ప్రమాద బీమా పరిహారం ఇప్పటికీ అందలేదని తెలిపారు. వీరి కుటు-ంబాలు అవసరమైన అన్ని పత్రాలను సమర్పించినప్పటికీ పరిహారం అందలేదన్నారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రజలకు సేవలు అందించిన గిగ్ వర్కర్లకు కాంగ్రెస్ ద్రోహం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన గిగ్ వర్కర్స్ కుటు-ంబాలకు తక్షణమే ...5 లక్షల పరిహారాన్ని చెల్లించడంతో పాటు- గిగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డును వెంటనే ఏర్పాటు- చేయాలని డిమాండ్ చేశారు.

# బీజేపీ క్రమంగా బలపడుతోంది

**అన్ని ఎన్నికల్లోనూ విజయం సాధిస్తాం**

**జూబ్లీహిల్స్ ఎన్నికల్లోనూ మనదే విజయం**

**పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు**

**హైదరాబాద్,**

తెలంగాణలో బీజేపీ క్రమంగా ఎదుగుతోందని, ఒకప్పుడు గ్రామాల్లో ఒకటి రెండు ఓట్లు వచ్చిన చోట ఇప్పుడు వందల సంఖ్యలో ఓట్లు వస్తున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు బీజేపీని గుర్తించారని, గెలుపు చూస్తున్నామని తెలిపారు. భవిష్యత్‌లో వచ్చే అన్ని ఎన్నికలను గెలువడంతో పాటు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం సాధించబోతున్నామని భరోసా ఇచ్చారు. మోడీ పాలన, బిజెపి పనితీరు ఇందుకు నిదర్శనమని అన్నారు. రామచందర్ రావు అధ్యక్షతన బీజేపీ ఆఫీస్ బేరర్స్ మొదటి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన పలు



కీలక అంశాలను ప్రస్తావించారు. ఇందులో భాగంగా.. తెలంగాణ రాష్ట్రం సోనియా గాంధీ ఇచ్చారని కాంగ్రెస్, కేసీఆర్ తెచ్చారని బీఆర్‌ఎస్ చెబుతున్నాయని.. కానీ, పార్లమెంట్‌లో బిల్లుకు బీజేపీ మద్దతు ఇవ్వడం వల్లే తెలంగాణ వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. ఉద్యమ సమయంలో ఆత్మహత్యలకు కాంగ్రెస్ కారణమని ఆరోపించారు. గత పదేళ్లుగా పాలకులు మాటలతో మభ్యపెట్టారని, కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క డిక్లరేషన్ కూడా అమలు కాలేదని విమర్శించారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించాయని, గ్రూప్-1 పోస్టులను భర్తీ చేయలేకపోతున్నాయని అన్నారు. అలాగే బీసీలను కాంగ్రెస్ మోసం చేసిందని, అయితే కేంద్రంలో మోడీ ప్రభుత్వం విశ్వకర్మ పథకం తెచ్చిందని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్లకు బీజేపీ మద్దతు ఇస్తుందని, జీఓ ఇస్తే తాము కూడా మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. జీఎస్టీ వల్ల అన్ని వర్గాల ప్రజలకు లాభం చేకూరిందని, నిత్యావసరాలు తక్కువ ధరలకు దొరకడానికి మోడీయే కారణమని చెప్పారు. ఆయుష్మాన్ భారత్, కిసాన్ సమ్మాన్ వంటి కేంద్ర పథకాలు తెలంగాణలో ప్రజలకు చేరడం లేదని ఆరోపించారు. రాష్ట్రానికి 12 లక్షల కోట్ల రూపాయలు వచ్చాయని తెలిపారు. ఇంకా.. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని లోటు- చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే పని చేస్తుందని విమర్శించారు. ఎరువుల కొరత రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనా లోపమేనని అన్నారు.

## 2025 సెప్టెంబర్ 25 తెలుగు పంచాంగం




మాసం -పక్షం
ఆశ్వయుజ మాసం, శుక్ల పక్షం
తిథి
శుక్ల చతుర్థి: ఉదయం ప్రారంభం, రాత్రి 11:02 కి ముగియును
తరువాత పంచమి ప్రారంభం
నక్షత్రం
స్వాతి: ఉదయం నుంచి 08:39 వరకు
తరువాత విశాఖ నక్షత్రం ప్రారంభం
శుభ సమయాలు / ముహూర్తాలు
బ్రహ్మ ముహూర్తం: 5:49 AM - 6:36 AM
అభిజిత్ ముహూర్తం: 1:01 PM - 1:49 PM
విజయ ముహూర్తం: 3:26 PM - 4:14 PM
గోధూళి ముహూర్తం: సాయంత్రం 7:26 PM - 7:50 PM
అశుభ సమయాలు / దుర్ముహూర్తం / వర్జ్యం
రాహుకాలం: మధ్యాహ్నం 2:56 PM - 4:26 PM
యమగండం: ఉదయం 7:24 AM - 8:55 AM
గులికా: ఉదయం 10:25 AM - 11:55 AM
దుర్ముహూర్తం: 11:25 AM - 12:13 PM
వర్జ్యం: 2:57 PM - 4:45 PM, 4:14 PM - 5:02 PM

# టిపిఎస్ మంచాల్ అభివృద్ధిపై ఉన్నతాధికారుల సమీక్ష



**మంచాల్, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మంచాల్‌లోని తెలంగాణ పబ్లిక్ స్కూల్ (టిపిఎస్) అభివృద్ధి పనులపై బుధవారం విద్యాశాఖ ఉన్నతాధికారులు పాఠశాలను సందర్శించి సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిషన్ చైర్మన్ అకునూరి మురళి (ఐఏఎస్ రిటైర్డ్), డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ డా. ఈ. నవీన్ నికోలస్ (ఐఏఎస్), విద్యాశాఖాధికారి పి. సుసీంద్రరావు, విద్యా కమిషన్ సభ్యులు జ్యోస్నా, పద్మజ, మండల విద్యాధికారి ఎం. రాందాస్, స్థానిక జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తిరుపతయ్య, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆర్. నారాయణ రెడ్డి, పి. ఝాన్సీ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రూబీయానా బేగం, గ్రామ మాజీ కో–ఆప్షన్ మెంబెర్ బాలరాజు, సీఆర్పీలు జగదీష్, గిరీష్ తదితరులు పాల్గొన్నారు. పాఠశాల అభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై చర్చించి, విద్యా ప్రమాణాల పెంపు, వసతుల మెరుగుదల, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి తదితర అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. టిపిఎస్ అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభమవుతాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిఎస్ మంచాల్ అభివృద్ధి కమిటీ సభ్యులు సమగ్రంగా పాల్గొన్నారు.

# తూప్రాన్‌లో 'ఏక్ పెడ్ మా కి నామ్' కార్యక్రమం



**తూప్రాన్, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పర్యావరణ పరిరక్షణలో భాగంగా తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో బుధవారం 'ఏక్ పెడ్ మా కి నామ్' కార్యక్రమం నిర్వహించారు. తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని గవర్నమెంట్ హాస్పిటల్ ఆవరణలో మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు చెట్లను నాటుతూ కార్యక్రమంలో పాల్గొన్నారు. తదుపరి పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి వారి సేవలను ప్రశంసించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ అమర్ సింగ్, మున్సిపల్ సిబ్బంది, హాస్పిటల్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని, ఈ తరహా కార్యక్రమాలు సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

# బండిని సన్మానించిన కవ్వంపల్లి



**కరీంనగర్, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మానేరు వాగుపై వంతెన నిర్మాణానికి కేంద్రం 77 కోట్లు మంజూరు చేయించడంలో కీలక పాత్ర పోషించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం కరీంనగర్‌లోని నివాసంలో శాలువా కప్పి సన్మానించారు. వంతెన కోసం నిధుల మంజూరుకు చేసిన కృషి శ్లాఘనీయమని పేర్కొంటూ, ఏళ్ల నాటి ప్రజల కల సాకారం కానుందని ఎమ్మెల్యే తెలిపారు. నిధుల మంజూరుతో ఆ ప్రాంత ప్రజలు ఆనందంగా ఉన్నారని చెప్పారు. అనంతరం చైతన్యపురిలోని మహాశక్తి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, నాయకులు బండారి రమేశ్, మోరపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, శ్రీగిరి రంగారావు, మామిడి అనిల్ కుమార్, చింతల లక్ష్మారెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, ఆకుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణ అవతారంలో అమ్మవారి దర్శనం

**ఎలిగేడు, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఎలిగేడు మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో నెలకొల్పిన దుర్గామాత అన్నపూర్ణ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా 101 నైవేద్యాలు సమర్పించగా, మహిళలు, పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి సుజిత్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# పంటల వివరాలు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి



**ఎలిగేడు, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఎలిగేడు మండల పరిధిలోని రైతులు తమ పంటల వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఉమాపతి సూచించారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో రైతులు తమ వ్యవసాయ భూముల్లో వేసిన పంటను సర్వే నంబర్, సబ్ డివిజన్ వారీగా సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారి వద్ద నమోదు చేయాలన్నారు. ఈ వివరాల ఆధారంగానే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పంటలు స్వీకరించబడతాయని తెలిపారు. కొన్ని గ్రామాల్లో పాస్‌బుక్ లేని భూములు, ప్రభుత్వ భూములు, ఇతర భూముల్లో పంటలు వేసిన రైతులు కూడా తప్పనిసరిగా వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. అలా చేసినప్పుడే ధాన్యం కొనుగోలు సాధ్యమవుతుందన్నారు. అందువల్ల రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# శాతవాహనలో నవంబర్ 7న రెండవ స్నాతకోత్సవం



**హైదరాబాద్, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
శాతవాహన విశ్వవిద్యాలయం రెండవ స్నాతకోత్సవం నవంబర్ 7న జరగనుంది. గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అనుమతి ఇచ్చారు. ముఖ్యఅతిథిగా కేంద్రీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బి.జె. రావు పాల్గొంటారు. పీజీ విద్యార్థులకు బంగారు పతకాలు, పీహెచ్‌డీ పరిశోధకులకు డాక్టరేట్ పట్టాలు అందజేయనున్నారు. 2019లో జరిగిన మొదటి స్నాతకోత్సవం తర్వాత ఇది రెండవది.

# దైవ కార్యం సన్మార్గానికి, ప్రశాంతతకు నిలయం

## టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్



**కద్తాల్, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మైసిగండి గ్రామంలో ఈరోజు ఇస్లావత్ వంశీయుల ఆధ్వర్యంలో శ్రీ శ్రీ తుల్జా భవాని మాత దేవాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. అమ్మవారికి ప్రత్యేక పూజలు, యజ్ఞాలు, హోమాలు నిర్వహించిన అనంతరం టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. దేవాలయ అభివృద్ధి మిగిలిన పనుల కోసం 25 వేల రూపాయల విరాళాన్ని పూజారి భీంజీ భగత్ కి ఇస్లావత్ వంశీయుల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ "ప్రతి ఒక్కరూ దైవ చింతనతో, భక్తి భావంతో మెలగాలి. అప్పుడు మనిషికి ప్రశాంతత, మానసిక ఉల్లాసం కలుగుతుంది. భక్తి భావం మనిషిని సన్మార్గంలో నడిపిస్తుంది. క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలకు చేర్చే శక్తి భక్తిలో ఉంది" అని పేర్కొన్నారు. ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ప్రతిష్టపాకులు రేవల్లి రాజు శర్మ గారి ఆధ్వర్యంలో, చండీ ఉపాసకులు, పూజిత పురోహితులు, రత్న వాస్తు జ్యోతిష స్మార్త పండితుల చేతుల మీదుగా వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో హిరాసింగ్ నాయక్, యాదగిరి, తులసిరామ్, బిక్కు నాయక్, గోపాల్ నాయక్, జగన్ నాయక్, రాజు నాయక్, రమేష్ నాయక్, రతన్ నాయక్, రాము నాయక్, సాయికుమార్ నాయక్ తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అన్నపూర్ణ దేవి అలంకారంలో అమ్మవారి దర్శనం



**కోనాపూర్, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కోనాపూర్ గ్రామంలో దుర్గామాత సేవా సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీ దేవిశరన్నరాత్రి ఉత్సవాలు మూడవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా "శ్రీ అన్నపూర్ణ దేవి" అలంకార రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి మంగళమయమైన రూపాన్ని దర్శించేందుకు గ్రామస్థులు అధిక సంఖ్యలో హాజరై, భక్తిశ్రద్ధలతో ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత సేవా సమితి కమిటీ సభ్యులు మరియు కోనాపూర్ గ్రామ ప్రజలు సమిష్టిగా పాల్గొన్నారు. భక్తి, శ్రద్ధ, సమర్పణతో నిండిన ఈ ఉత్సవం గ్రామంలో ఆధ్యాత్మికతను విరజిమ్మించింది. ఉత్సవాల్లో భాగంగా ఈరోజు నాలుగుటెంకల శివలీలమ్మ సాదులప్ప వారసులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ప్రసాదంగా భోజనం అందిస్తూ, సేవా భావాన్ని చాటారు.

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



**గన్నేరువరం, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
గన్నేరువరం మండలం చొక్కారావుపల్లి –ఖాజీపూర్ గ్రామాల మధ్య మానేరు వాగుపై వంతెన నిర్మాణానికి కేంద్రం 77 కోట్లు మంజూరు చేయడంతో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో పాలాభిషేకం చేశారు. వంతెన కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపిన సీఎం, నిధుల మంజూరుకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని పలుమార్లు కలిశారని ఎమ్మెల్యే తెలిపారు. కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కూడా నిధుల మంజూరుకు కృషి చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, గ్రామ ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మూడోరోజు అన్నపూర్ణాదేవి అవతారంలో అలంకరణ

**-అమ్మవారికి ప్రత్యేక పూజలు,భక్తులకు అన్నదానాలు**





**వనపర్తి,సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వనపర్తి పట్టణంలోని పాత బజార్ లో కొలువుదీరిన శ్రీశ్రీశ్రీ దక్షిణ కాళికాంబ సమేత కమటేశ్వర స్వామి దేవస్థానం వద్ద నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం మూడోరోజు అన్నపూర్ణాదేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా అమ్మవారికి భక్తులు, భవాని మాల దారణ గావించిన స్వాములు ప్రత్యేక పూజలు చేశారు.అన్నపూర్ణ అవతారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మధ్యాహ్నం దాదాపు 600 మందికి పైగా భక్తులకు అన్నదానం చేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ అమ్మవారి యొక్క మహిమలు మహిమానితమని, అమ్మవారిని కొలిచిన వారికి కోరిన కోర్కెలు తీరుతాయని విశ్వసించి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని తెలిపారు.దాదాపుగా 30 మంది భవాని మాల స్వీకరించారు.

# శ్రీ అన్నపూర్ణ దేవి గా అమ్మవారి అలంకారణ

- ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే కసిరెడ్డి
- నారాయణ రెడ్డి,టాస్క్ సీ.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి





**ఆమనగల్, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఆమనగల్ పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ దేవస్థానంలో శ్రీ రాజరాజేశ్వరి దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ అన్నపూర్ణ దేవి గా అమ్మవారు దర్శనమిచ్చారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి టాస్క్ సీ.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి ఆలయ అర్చకులు విజ్ఞయ్ శర్మ,జగదీష్ శర్మతో కలిసి పద్మశాలి సంఘం నాయకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు.కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు. ఎంగలి బాలకృష్ణయ్య, కార్యదర్శి అవ్వారి శివలింగం,యువజన సంఘం ప్రధాన కార్యదర్శి చెరుకు రవి,కార్యదర్శి గుద్దేటి మహేష్,మహిళ సంఘం అధ్యక్షురాలు.అప్పం అలివేలు,పద్మశాలి సంఘం నాయకులు అప్పం శ్రీను,భీమనపల్లి దుర్గయ్య,ఎంగలి యాదగిరి, మసున గిరి,గాజుల శ్రీను,మసున మురళీధర్, ఎంగలి ప్రసాద్,ఎంగలి శ్రీధర్,రచ్చ శ్రీరాములు,గుర్రం భద్రయ్య,గుద్దేటి నిరంజన్,చిలివేరి వాసు,వనం యాదయ్య,కోట రాఘవేందర్,అప్పం శివ,చెరుకు యాదయ్య,గుద్దేటి శివ ,మహిళలు ,భక్తులు,పద్మశాలి సంఘం నాయకులు,ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానంలో పాల్గొన్న కూన శ్రీనివాస్ గౌడ్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని శ్రీరామ్ నగర్ బి లో దుర్గామాత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో సాగింది. ఈ కార్యక్రమానికి కెకెఎం ట్రస్ట్ చైర్మన్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై భక్తులకు స్వయంగా వడ్డించారు. అనంతరం ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీర్వాదం పొందారు. కార్యక్రమంలో రఘు రెడ్డి, గుమస్తా మధుసూదన్, దేవరాజ్, బాలకృష్ణ, వెంకట్, నరసింహ, రాజేష్, మురళీకృష్ణ, ప్రవీణ్, మోటే శ్రీనివాస్ యాదవ్, రమేష్ మంజులకర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం ఆధ్యాత్మికతతో పాటు సామాజిక సమైక్యతకు వేదికగా నిలిచింది.

# మక్తమాధారం - నేదునూరు బీటీ రోడ్డు పనుల ప్రారంభం ఇంకెన్నాళ్లు.. ?

- బీటీ రోడ్డు పనులు వెంటనే చేపట్టాలి
- -పనులు ప్రారంభించకుంటే రెండు, మూడు రోజుల్లో బిజెపి ఆధ్వర్యంలో నిరాహార దీక్ష
- - బీజేపీ జిల్లా నాయకుడు ఎన్. యాదగిరి





**కడ్తాల్, సెప్టెంబర్ 24 ( నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
కడ్తాల్ మండలం మక్తమాధారం గ్రామం నుంచి నాగిరెడ్డిగూడ తండా మీదగా నేదునూరు రోడ్డు వరకు రూ. 1. 20కోట్లతో బీటీ రోడ్డు మంజూరైంది. రోడ్డు పనులు దక్కించుకున్న గుత్తేదారు వారం రోజులు పనులు చేసి చేతులెత్తేయడంతో వాహనదారులకు కష్టాలు మొదలయ్యావని జిల్లా బీజేపీ దళిత మోర్చ ఉపాధ్యక్షుడు ఎన్. యాదగిరి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడారు. బీటీ రోడ్డు పనులని ప్రారంభించిన ఎందుకు పనులు నిలిపివేశారని అధికారులను, ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ మార్గంలో ఆర్టీసీ బస్సులు నడవలేని పరిస్థితి ఉందని ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని రోడ్డు పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. వర్షాకాలం నేపథ్యంలో రోడ్డు గుంతలుగా మారి వాహనాలకు ఇబ్బందిగా మారిందని అన్నారు. రోడ్డుకు ఇరువైపులా మట్టి పోయడంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు సైడ్ ఇవ్వని పరిస్థితి ఈ రోడ్డుపై ఉందని, రోడ్డు పనులు వెంటనే చేపట్టకుంటే బీజేపీ ఆధ్వర్యంలో రెండు మూడు రోజుల్లో రోడ్డు ఏర్పాటుకోసం బీజేపీ ఆచారి ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేస్తామని యాదగిరి హెచ్చరించారు.

# వాలీబాల్ పోటీల పోస్టర్ విడుదల

- సెప్టెంబర్ 28న అమరాబాద్‌లో సీబీఎం ట్రస్టు ఆధ్వర్యంలో పోటీలు



**అమ్రాబాద్, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నాగర్‌కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఈనెల 28న సీబీఎం ట్రస్టు ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు ప్రారంభం కానున్న నేపథ్యంలో బుధవారం వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సతీమణి, సీబీఎం ట్రస్టు చైర్‌పర్సన్ డాక్టర్ చిక్కుడు అనురాధ పాల్గొని పోస్టర్ ఆవిష్కరించారు. పోటీల ద్వారా గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తి పెంపొందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించబడుతున్నదని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వాలీబాల్ పోటీ నిర్వాహకులు, స్థానిక యువకులు పాల్గొన్నారు.

# శాతవాహనలో ఘనంగా జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవం




**కరీంనగర్, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
శాతవాహన విశ్వవిద్యాలయ ఆర్ట్స్, సైన్స్ కళాశాలల్లో జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవం ఉత్సాహంగా నిర్వహించారు. సేవా భావంతో విద్యార్థులు సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ప్రిన్సిపాళయులు ఆచార్య సుజాత, డా. రమాకాంత్ సూచించారు. వివిధ విభాగాధిపతులు, వాలంటీర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బోయవాడలో భక్తిశ్రద్ధలతో నవరాత్రుల వేడుకలు



**కరీంనగర్, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
49వ డివిజన్ బోయవాడలో శ్రీ దుర్గాభవాని యూత్ ఆధ్వర్యంలో నవరాత్రుల వేడుకలు వైభవంగా కొనసాగుతున్నాయి. గత 15 ఏళ్లుగా నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో నవదుర్గల రూపాల్లో అమ్మవారి దర్శనం, పల్లకి సేవ, దాండియా, బతుకమ్మ, అన్నదాన కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. వందలాది మంది భక్తులు నిత్యం అమ్మవారి సేవలో పాల్గొంటున్నారు.

# రైతులు దీక్ష చేస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం

- బీజేపీ దళిత మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు యాదగిరి




**కడ్తాల్, సెప్టెంబర్ 24 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ఎల్అండ్‌టీ సంస్థ బీదర్ నుంచి మహేశ్వరం వరకు వేస్తున్న 765కేవీ ట్రాన్స్‌మిషన్ లైన్ పనులతో రైతుల్లో టెన్షన్ నెలకొంది. ఎకర, రెండెకరాలు సాగుచేసుకుంటున్న సన్న, చిన్నకారు రైతుల జీవితాల్లో విద్యుత్ టవర్లు చిచ్చు రేపుతున్నాయని బీజేపీ దళిత మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు యాదగిరి అన్నారు. కోట్ల రూపాయల విలువ చేసే భూముల నుంచి హైటెన్షన్ టవర్లు, లైన్లు రైతుల అనుమతి లేకుండానే వేస్తుండడంతో రైతుల్లో ఆందోళన మొదలైందని, 17రోజులుగా రైతులు దీక్షలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రైతులకు పరిహారం ఇవ్వకుండానే ఇష్టానుసారం పనులు చేస్తుండడంపై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని అయన మండిపడ్డారు. కడ్తాల్ పట్టణంలో రైతుల దీక్షలకు అయన మద్దతు తెలిపారు. విద్యుత్ టవర్ల అలైన్ మెంట్ మార్చాలని యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీక్షలో వరికుప్పల ఆంజనేయులు, మల్లేష్, రమేష్, రాజు, జంగయ్య, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి దర్శనం, అన్నదానంలో పాల్గొన్న డాక్టర్ అనురాధ



**అమ్రాబాద్, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండల కేంద్రంలోని అమరేశ్వర దేవస్థానంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహాన్ని మంగళవారం మాజీ జెడ్పిటిసి, అచ్చంపేట ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ చిక్కుడు అనురాధ దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీర్వాదం పొందారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, దేవస్థాన కమిటీ సభ్యులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆఖరి మజిలికి సేవా చేయూత

- ప్రకీత్ సబర్ కుటుంబానికి మద్దతుగా ఫౌండేషన్



**రామగుండం, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పీకే రామయ్య కాలనీకి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ ప్రకీత్ సబర్ (45) గుండెపోటుతో మృతి చెందగా, సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్, సభ్యులు చింతల భాస్కర్ రావు సహకారంతో అంత్యక్రియలకు అవసరమైన సామగ్రి అందించారు. కుటుంబ సభ్యులు, కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతు సంక్షేమంపై రైతు కమిషన్ సమీక్ష





● ఏడాది పూర్తి చేసుకున్న రైతు కమిషన్‌పథకాలపై సమగ్ర విశ్లేషణ

**హైదరాబాద్, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా, కమిషన్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి నేతృత్వంలో సభ్యులు, అధికారులు కలిసి గత ఏడాది కాలంలో చేపట్టిన కార్యక్రమాలు, పర్యటనలు, ప్రభుత్వానికి అందించిన సూచనలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా సభ్యులు గడుగు గంగాధర్, గోపాల్ రెడ్డి, చెవిటి వెంకన్న, భవానీ రెడ్డి, సునీల్ తదితరులు చైర్మన్ కోదండరెడ్డిని శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. కోదండరెడ్డి అనుభవం రైతులకు భరోసాగా నిలిచిందని, కమిషన్ ద్వారా చేపట్టిన కార్యక్రమాలు రైతు సంక్షేమానికి దోహదం చేశాయని సభ్యులు పేర్కొన్నారు. కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి మాట్లాడుతూ, రైతు బిడ్డ రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు రైతు కమిషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీ మేరకు కమిషన్ ఏర్పాటై రైతులకు సంబంధించిన అన్ని అంశాలపై దృష్టి పెట్టామని తెలిపారు. వరంగల్ ఏనుమాముల మార్కెట్, నల్గొండ బత్తాయి మార్కెట్, నిజామాబాద్ పసుపు మార్కెట్‌లను సందర్శించి అక్కడి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లామని వివరించారు. మార్కెటింగ్ అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు పేర్కొంటూ, ములుగు జిల్లాలో నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులకు నాలుగు కోట్ల రూపాయల పరిహారం అందించామని తెలిపారు. త్వరలో ముఖ్యమంత్రి రివ్యూ సమావేశం నిర్వహిస్తే, అన్ని అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లి, ఇంకా చేయాల్సిన పనులను వివరించనున్నట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసిందని, పదేళ్ల అధికారంలో ఉన్నా ఒక్క రైతు బంధు తప్ప మిగిలిన పథకాలను నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం రైతు సంక్షేమానికి లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. రైతు ఋణ మాఫీకి ఇరవై రెండు వేల కోట్లు, వరికి బోనస్, రైతు భరోసా వంటి పథకాలు అమలయ్యాయని తెలిపారు. రైతును రాజుగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని పేర్కొంటూ, రాబోయే ఏడాదిలో వ్యవసాయ రంగంలో మార్పు తీసుకురావడానికి రైతు కమిషన్ కృషి చేస్తుందని కోదండరెడ్డి స్పష్టం చేశారు. విత్తన చట్టాన్ని త్వరలో ఆమోదింపజేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఆర్టీఐ కార్యకర్త అష్రఫ్ ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు జరపాలి



**కాగజ్‌నగర్, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సిర్పూర్ కాగజ్‌నగర్‌కు చెందిన సమాచార హక్కు కార్యకర్తలు అష్రఫ్, అజీమ్‌లకు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు జరపాలని రాష్ట్ర జస్టిస్ యాక్సిస్ నెట్‌వర్క్, ఆర్టీఐ రక్షక్ సంస్థ, సమాచార హక్కు రక్షణ చట్టం సంస్థల ప్రతినిధులు డీఎస్పీ వాహిదొద్దిన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ ప్రమాదంలో మరణించిన డాక్టర్ అజీమ్ అంత్యక్రియలలో పాల్గొన్న అనంతరం గాయపడిన ఆర్టీఐ కార్యకర్త అష్రఫ్‌ను పరామర్శించారు. అనంతరం సిర్పూర్ కాగజ్‌నగర్ డీఎస్పీ యండి వాహిదొద్దిన్‌ను కలిసి ప్రమాద ఘటనపై జరుగుతున్న విచారణ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజూ సమాచార హక్కు దరఖాస్తులు దాఖలు చేస్తూ ప్రభుత్వ వ్యవస్థలో జవాబుదారితనాన్ని పెంపొందించేందుకు, అవినీతి అక్రమాలను ప్రశ్నించేందుకు అష్రఫ్ కృషి చేస్తున్నందున, ఈ ప్రమాదంలో కుట్ర కోణం ఉండే అవకాశాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని విచారణ జరపాలని వారు డిమాండ్ చేశారు. పమాదంపై సమగ్ర దర్యాప్తు కొనసాగుతోందని డీఎస్పీ స్పష్టం చేసినట్లు ఆర్టీఐ కార్యకర్తలు సతీష్, పి. శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ కార్యకర్తలు సురేష్, నరేందర్, కమాలకర్, లింగయ్య, కబీర్ తదితరులు పాల్గొన్నారు.

## కాళిఘాట్ అమ్మవారి సన్నిధిలో అన్నప్రసాద కార్యక్రమం



**మహేశ్వరం, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో కాళిఘాట్ దుర్గామాత అమ్మవారి ఆలయం వద్ద బుధవారం అన్నప్రసాద కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బూర్గుల నవీన్ కుమార్ స్వయంగా నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో భక్తులకు అన్నప్రసాదాన్ని అందిస్తూ, ఆధ్యాత్మికతతో పాటు సేవా భావనను చాటారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు గుండె మోని పార్వతాలు, యాదగిరి రాజు, పల్నాటి నరేష్, గణపురం రాజు, బూర్గుల నాగేష్, బూర్గుల పరమేష్, బూడిద నాగేష్, కుండే జంగిలి, కుండే వెంకటేష్, బూడిద సతీష్, మంచే మహేష్, మంచే వెంకటేష్, కోర్ర రాజు, జెల్లా మహేష్ తదితరులు పాల్గొన్నారు. అన్నప్రసాద కార్యక్రమానికి గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీర్వాదం పొందారు. కార్యక్రమం సాంప్రదాయబద్ధంగా, శ్రద్ధాభక్తులతో సాగింది.

# గణేష్ నగర్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం:

## ఎమ్మెల్యే వివేకానంద్

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: "మీరందించిన విజయం మరింత బాధ్యతను పెంచింది. గణేష్ నగర్ అభివృద్ధికి నేను పూర్తిగా కట్టుబడి ఉన్నాను" అని బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి. వివేకానంద్ పేర్కొన్నారు. 131 – కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని గణేష్ నగర్లో బుధవారం ఆయన అధికారులు, స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సంక్షేమ సంఘం సభ్యులు కాలనీలో నెలకొని ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ పైప్‌లైన్ సామర్థ్యం పెంపు, చౌరస్తాలలో హైమాక్స్ వీధిదీపాల ఏర్పాటు, శిధిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాల మార్పు, నాలాలలో పేరుకుపోయిన చెత్త తొలగింపు వంటి అంశాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "గణేష్ నగర్ నూతన సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులకు నా హృదయపూర్వక శు



భాకాంక్షలు. గత 12 ఏళ్లుగా ఈ కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేశాం. పెరుగుతున్న జనాభా అవసరాలను దృష్టిలో ఉంచుకుని మౌలిక వసతుల సామర్థ్యాన్ని మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉంది. కాలనీలో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కూన పారిజాత గౌరీష్, మున్సిపల్ ఉప కమిషనర్ నరసింహ, ఈఈ లక్ష్మీ గణేష్, వాటర్ వర్క్స్ మేనేజర్ రవి, ఎలక్ట్రికల్ ఏఈ రవీందర్, వివిధ శాఖల అధికారులు, గణేష్ నగర్ కాలనీ అధ్యక్షుడు శరత్ కుమార్ గౌడ్, అడ్వైజర్లు వెంకటయ్య, కృష్ణా రెడ్డి, చంద్రశేఖర్ గుప్తా, బాలకృష్ణ, కుమార స్వామి, సంజీవ రెడ్డి, రాజేందర్, సాయి రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యనారాయణ చారి, ప్రవీణ్ కుమార్ చారి, వైస్ ప్రెసిడెంట్ సోమేష్ పటేల్, రామకృష్ణ పటేల్, శ్యామ్ సుందర్ రావు, నరసింహులు, అశోక్ యాదవ్, జనరల్ సెక్రటరీ సాయి కుమార్, కోశాధికారి బండారి శ్రీనివాస్ పటేల్, నాగ రమ్య, జాయింట్ సెక్రటరీ యుగంధర్ గౌడ్, జ్యోతి రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కాలనీ వాసులు బాపు నరసింహ రెడ్డి, స్థానిక బిఆర్ఎస్ నాయకులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికుల సేవలు మరువలేనివి

- కురుమిద్ద గ్రామ నాయకులు బందె ప్రతాప్ రెడ్డి
- జీపీ సిబ్బందికి దసరా కానుక పంపిణీ

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 24 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
పారిశుధ్య కార్మికుల సేవలు మరువలేనివని కురుమిద్ద గ్రామ నాయకులు బందె ప్రతాప్ రెడ్డి అన్నారు. బుధవారం యాచారం మండల పరిధిలోని కురుమిద్ద గ్రామంలోని పారిశుధ్య కార్మికులకు దసరా పండుగ కానుకగా గ్రామ నాయకులు బందె ప్రతాప్ రెడ్డి తమ సొంత ఖర్చులతో ఒక్కొక్కరికి నూతన వస్త్రాల కొరకు రూ.1500 చొప్పున మొత్తం పది మందికి రూ.15 వేల రూపాయలను బందె కిషన్ రెడ్డి, శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ బందె మహేందర్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ



సందర్భంగా బందె ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ... విధి నిర్వహణలో పారిశుధ్య కార్మికుల సేవలు మరువలేనివని కొనియాడారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రజలకు సేవలందించారని గుర్తు చేశారు. గ్రామాల్లో బస్తీలు, వీధులు శుభ్రంగా ఉన్నాయంటే అందుకు కారణం కార్మికులేనని అన్నారు. రాత్రి అనగా పగలు అనగా కార్మికులు చేస్తున్న కృషి శ్లోఘనీయమన్నారు. కార్మికులు గ్రామాల్లో ప్రజలకు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. కార్మికులకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలన్నారు. పారిశుధ్య కార్మికులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. అనంతరం ముందుగా ప్రజలందరికీ ఆయన దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కురుమిద్ద గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ కుమార్ మాట్లాడుతూ... దసరా పండుగ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు అండగా నిలవడం గొప్ప విషయం అన్నారు. గ్రామానికి బందె ప్రతాప్ రెడ్డి అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయ కమిటీ సభ్యులు గొట్టె మల్లేశ్ యాదవ్, జంగిలి రమేష్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న దశరథ్ నాయక్



**కడ్తాల్, సెప్టెంబర్ 24 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
మండలంలోని రావిచెడు గ్రామపంచాయతీ పరిధిలోని మద్దెలకుంట తండాలో జగదాంబ మాత, సేవలాల్ మహారాజ్ ఇరుముడి కార్యక్రమంలో బుధవారం మాజీ జెడ్పీటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సేవాలాల్ వారసులు అందరూ కలిసిమెలిసి ఉండాలని సూచించారు. సేవాలాల్ వారసత్వాన్ని కొనసాగించాల్సిన బాధ్యత తమ పైన ఉందని సూచించారు. రానున్న తరాలకు సేవలాల్ మహారాజ్ యొక్క గొప్పతనాన్ని చాటి చెప్పాలని తెలిపారు. ఈరోజు రాష్ట్రంలో గిరిజనులపై కుట్ర జరుగుతుందని గిరిజనులందరూ ఒక్కతాటిపై కొచ్చి తమ జాతిపై జరుగుతున్న అన్యాయాన్ని ఖండించడానికి ఏకం కావాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీ కృష్ణ నాయక్, ధర్మ, హుణ్య, తిరుపతి, భీమ్లాల్, గాస్య, భాస్కర్, సందీప్, వినోద్, శంకర్, స్వాములు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మాలపల్లిలో వ్యర్థాల నిర్వహణ అవగాహన కార్యక్రమం

**హుస్నాబాద్, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సహస్ స్వచ్ఛంద సేవా సంస్థ, సీజీఐ వారి సౌజన్యంతో మాలపల్లి గ్రామపంచాయతీలో "స్వచ్ఛత హి సేవ" కార్యక్రమంలో భాగంగా చెత్త వేరు చేయడం అంశంపై ఫ్లిప్ చార్ట్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి పాల్గొని చెత్త వేరు చేయడం వల్ల పర్యావరణానికి కలిగే లాభాలను వివరించారు. గ్రామ సెక్రటరీ కల్పన, ఆశా వర్కర్, కోఆర్డినేటర్ ఇటికాల చిన్న, ఫీల్డ్ సూపర్వైజర్లు శశాంక్, సంపత్, వినీత్ తదితరులు పాల్గొన్నారు.



# మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు గట్టి ఎదురుదెబ్బ

## -తెలంగాణ జాగృతిలో 200 మందికి పైగా నాయకుల చేరిక
## కాంగ్రెస్ ను వీడిన కప్పాటి






**కందుకూరు, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూర్ మండలంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన పలువురు కీలక నాయకులు, కార్యకర్తలు తెలంగాణ జాగృతిలో భారీగా చేరడం ద్వారా స్థానిక రాజకీయాల్లో కొత్త ఊసులు మొదలయ్యాయి. ఈ చేరికలు జాగృతి బలోపేతానికి కొత్త శక్తిని అందించనున్నాయి.రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ చేరికలు బుధవారం బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జాగృతి అధ్యక్షురాలు కవిత సమక్షంలో సుమారు 200 మందికి పైగా నాయకులు, కార్యకర్తలు గులాబీ కండువాలు ధరించి జాగృతి తీర్థం పుచ్చుకున్నారు. సామాజిక తెలంగాణ సాధన లక్ష్యంగా ప్రజావ్యతిరేక పాలనకు ముగింపు పలకాలని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ జాగృతి బలోపేతం కావాలని నాయకులు అభిప్రాయపడ్డారు.చేరిన నాయకులను ఆహ్వానిస్తూ కవిత మాట్లాడుతూ, జాగృతి బలోపేతానికి ప్రతి నాయకుడు, కార్యకర్త సైనికుడిగా పనిచేయాలని, సామాజిక తెలంగాణ కోసం ప్రతి అడుగు ప్రజల కోసం పడాలని సూచించారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆలుపెరగని పోరాటం చేసిన తాము, ఇకపై తెలంగాణ సాధన కోసం నిరంతరంగా కృషి చేస్తామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు బొల్లారం వెంకట్రాం రెడ్డి, బీఆర్ఎస్ నాయకురాలు వేద భవాని, కందుకూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షుడు సభావత్ గణేష్ నాయక్, మాజీ ఎంపీటీసీ ఎచ్. ఉండెల బాబురావు, యూత్ వింగ్ మాజీ మీడియా కోఆర్డినేటర్ శివరామకృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే జాగృతి నాయకులుగా నవీన్ చారి, అర్చన సేనాపతి, కోల శ్రీనివాస్, కంచర్ల శివారెడ్డి, సంపత్ కుమార్, రవీందర్ ముదిరాజ్, భూషణ్ గౌడ్, జంగయ్య గౌడ్, కిరణ్ కుమార్, యాదగిరి, శ్రీనివాస్, నవీన్ గౌడ్, అఫ్రీన్ సుల్తానియా, లావణ్య తదితరులు పాల్గొన్నారు. ఈ చేరికలతో తెలంగాణ జాగృతి మరింత బలోపేతం అవుతుందని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సామాజిక తెలంగాణ సాధనకు కొత్త దిశలో అడుగులు పడతాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

## వెల్దండ మండల పి.డి.ఎస్.యు అధ్యక్షుడిగా ఆంజనేయులు ఏకగ్రీవ ఎన్నిక



**వెల్దండ, సెప్టెంబర్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వెల్దండ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంతోష్ ఆధ్వర్యంలో మండల పి.డి.ఎస్.యు అధ్యక్ష పదవికి ఆంజనేయులు (వెల్దండ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విద్యార్థి నాయకత్వాన్ని ప్రోత్సహించే దిశగా జరిగిన ఈ ఎన్నికలు కళాశాల వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మార్చాయి. ప్రధాన కార్యదర్శిగా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని సాయి శృతి, ఉపాధ్యక్షుడిగా శివ (చల్లపల్లి), సహాయ కార్యదర్శిగా శ్రీశాంత్ ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా పవన్, అభిరామ్, చందన, పల్లవి, సుస్మిత, దుర్గా, శైలజ, సింధు, భూదేవి, అనూషలు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఎన్నిక అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సభ్యులు మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని, కళాశాల అభివృద్ధికి నిరంతరంగా కృషి చేస్తామని తెలిపారు. విద్యార్థి సంక్షేమం కోసం పి.డి.ఎస్.యు వేదికగా పోరాటం కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.

## దుర్గామాత ఉత్సవాల్లో భక్తిశ్రద్ధతో పాల్గొన్న జంగిలి యాదగిరి



**వెల్దండ, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వెల్దండ మండల కేంద్రంలోని బుధార్‌పేట ఆంజనేయ స్వామి ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వెల్దండ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పూజా మరియు అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, ప్రజా దర్బార్ విలేఖరి బిక్కుమండ్ల శ్రీనివాస్ దంపతులు ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఏర్పాటుచేశారు.ఈ పూజా కార్యక్రమంలో వెల్దండ బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి పాల్గొని దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తి, సేవా భావనతో కూడిన ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొని మాతకు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ద్వారా భక్తులకు ప్రసాదం పంపిణీ చేయడం జరిగింది.

# కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలుస్తాం

- -జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు , మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి.
- -ప్రమాదంలో గాయపడిన బిఆర్ఎస్ నేత అశోక్ గౌడ్ కు పరామర్శ మంచిరెడ్డి



**ఇబ్రహింపట్నం,సెప్టెంబర్ 24: ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
ఆపత్కాలంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలబడతానని జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు , మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి చెప్పారు. ప్రమాదవశాత్తు గాయపడిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు పొలమోని అశోక్ గౌడ్ ను రాయపోల్ గ్రామంలో ఆయన పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...బిఆర్ఎస్ కార్యకర్తలను కుటుంబ సభ్యులుగా భావించి వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. పార్టీ కోసం పనిచేసిన వారికి పార్టీ ఎల్లవేళలా తోడుగా నిలుస్తుందన్నారు. మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి తో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి , మాజీ ఎంపిపి కృపేష్ , మండల పార్టీ అధ్యక్షుడు చిలుకల బుగ్గరాములు , మాజీ సర్పంచ్ బల్వంత్ రెడ్డి , మాజీ ఎంపిటిసి లు అచ్చన శ్రీశైలం , ఏనుగు భరత్ రెడ్డి , మైసయ్య , సొసైటీ వైస్ ఛైర్మన్ ఈశ్వర్ జీ , మాజీ ఉప సర్పంచ్ బాలరాజు , గ్రామ శాఖ అధ్యక్షుడు బాలుగౌడ్ , సీనియర్ నాయకులు చిన్నెల్లి నర్సింహ్మా , జంగారెడ్డి , నర్సింహ్మా గౌడ్ , విద్యార్థి విభాగం అధ్యక్షుడు నిట్టు జగదీశ్ , శివారెడ్డి , ప్రేమ్ కుమార్ , శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ జ్ఞానసరస్వతి దేవాలయంలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు..







**యాచారం సెప్టెంబర్ 24 (నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
శరన్నవరాత్రి ఉత్సవాలు మూడోరోజు వైభవంగా జరిగాయి. ఆలయాల్లోని అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించారు. యాచారం మండల పరిధిలోని నందివనపర్తి లో శ్రీ జ్ఞానసరస్వతి దేవాలయంలో దేవి శరన్నవరాత్రులు భాగంగా మూడవ రోజు శ్రీ అన్నపూర్ణ దేవి అలంకరణలో జ్ఞానసరస్వతి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు . మాతృమూర్తులతో సామూహిక లలితా సహస్ర నామ పారాయణం, అన్న పూజ కార్యక్రమం మరియు కుంకుమార్చణ కార్యక్రమం తో పాటు అమ్మవారి అఖండ హారతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది మహిళలు పాల్గొన్నారు . అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

## స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ లో స్వచ్ఛంద రక్తదాన శిబిరం



**తెల్కపల్లి, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెల్కపల్లి మండలంలో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం భాగంగా, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ, రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో, సి.ఎల్.ఆర్ కళాశాల యాజమాన్యం సహకారంతో కళాశాల ఆవరణలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. రవి కుమార్ నాయక్ ప్రారంభించారు. విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, రక్తదానం అనేది మానవత్వానికి ప్రతిరూపం. మనం ఇచ్చే ఒక్క యూనిట్ రక్తం మరొకరి ప్రాణాన్ని కాపాడగలదు. చదువుతో పాటు సామాజిక సేవా భావన కలిగి ముందుకు రావడం అభినందనీయం. ఈ రోజు చేసిన రక్తదానం జీవితంలో చిరస్మరణీయంగా నిలుస్తుందని పేర్కొన్నారు. యువత సమాజానికి ఆదర్శంగా నిలిచి, సంవత్సరంలో కనీసం రెండు సార్లు రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఈ శిబిరంలో మొత్తం 36 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ రాజా మహేంద్ర రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ రమేష్ రెడ్డి, యూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ సందీప్, అధ్యాపక బృందం, సింగల్ విండో వైస్ ఛైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, ఎండి ఫరీద్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఉప్పునుంతల ప్రభుత్వ ఆసుపత్రిలో నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభం

- పేదలకు మంచినీరు అందించడమే
- లక్ష్యంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ చర్య



**ఉప్పునుంతల, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)** : ఉప్పునుంతల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆసుపత్రికి వచ్చే పేద కుటుంబాలకు శుద్ధమైన మంచినీరు అందించాలన్న సంకల్పంతో ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం విద్య, ఆరోగ్యం రంగాలపై అధిక ప్రాధాన్యత చూపుతోందని పేర్కొన్నారు. పేదలకు అవసరమైన ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించేందుకు భారీ బడ్జెట్‌ను కేటాయించడం జరుగుతోందని వివరించారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేద ప్రజలకు 10 లక్షల ఆరోగ్య భీమా కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని గుర్తు చేశారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలులో ఉన్నాయని తెలిపారు.వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ అనంతరం భవిత భవనానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, మాజీ ఎంపీపీ అరుణ నరసింహారెడ్డి, మామిళ్ళపల్లి దేవాలయ చైర్మన్ వేముల నరసింహారావు, యువజన కాంగ్రెస్ మండల ఇన్‌చార్జి అంతటి శేఖర్ గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మేడమురి భాస్కర్, సింగల్ విండో డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, దేవస్థానాల కమిటీ డైరెక్టర్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సెల్ మండల అధ్యక్షులు, ఐఎన్‌టీయూసీ నాయకులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సేవా పథకం దినోత్సవం



**దేవరకొండ,సెప్టెంబర్ 24 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
దేవరకొండ పట్టణంలో మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం దినోత్సవం సందర్భంగా ఎన్ఎస్ఎస్ విభాగాలు 1&2 ఆధ్వర్యంలో కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి మాట్లాడుతూ ఎన్ఎస్-ఎస్ లో చేరడం ద్వారా విద్యార్థులకు సామాజిక సేవ అలవడుతుందని, అలాగే నేషనల్ క్యాంప్ చేసిన విద్యార్థులకు ఆ సర్టిఫికెట్ ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ వి మకట్లాల్, బి. సురేష్, వి. వెంకటేష్, అమర్ తదితరులు పాల్గొన్నారు.

## సంజీవని హాస్పిటల్ వైద్యుల సహాసం



**దేవరకొండ,సెప్టెంబర్ 24. (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నల్లగొండ జిల్లా డిండి మండలం బొల్లనపల్లి గ్రామం పెద్ద తండాకు చెందిన ఇస్లావత్ శాంతి వయస్సు 50 సంవత్సరాలు ,గత కొద్ది రోజులుగా తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతున్నది, నిరంతరం నొప్పి పెరగడంతో కుటుంబ సభ్యులు ఆమెను దేవరకొండ పట్టణంలోని సంజీవని హాస్పిటల్‌కు తీసుకువెళ్లారు.వైద్య పరీక్షలు నిర్వహించిన తర్వాత, శాంతి కడుపులో గర్భాశయంలో అతి ప్రమాదకరణమైన గడ్డలు ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో వెంటనే శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించారు. ప్రసిద్ధ వైద్య నిపుణుడు డా. కృష్ణ ఆధ్వర్యంలో విజయవంతంగా ఆపరేషన్ చేసి, గర్భాశయంలో గడ్డను తొలగించారు.ఈ శస్త్రచికిత్సలో అనేస్తేషియా వైద్యులు డా. జవహర్, అలాగే వైద్య సిబ్బంది నాగ, నందు, శివ, మంజుల, శాంతి తదితరులు సమర్థవంతంగా సహకరించారు. వైద్య బృందం సాహసం, నైపుణ్యం, చాకచక్యం కారణంగానే ఆపరేషన్ విజయవంతమై, శాంతి ప్రాణాలు కాపాడగలిగారు. రోగి కుటుంబ సభ్యులు డా. కృష్ణ కి మరియు మొత్తం వైద్య బృందానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రోగిని తక్షణమే గుర్తించి, అత్యంత నైపుణ్యంతో శస్త్రచికిత్స పూర్తి చేసి, రోగిని ఆరోగ్యంగా మార్చినందుకు వైద్యుల సేవలు ఎంతో ప్రశంసనీయమని కుటుంబ సభ్యులు అభినందించారు.

## చివరి దశలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం



**ఆమనగల్లు, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఆమనగల్లు మండలంలోని 8వ వార్డు బీసీ కాలనీ గుర్రం గుట్ట వద్ద ఆకుల భారతి విక్రమ్ కుటుంబానికి చెందిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చివరి దశకు చేరుకుంది. మొదటి విడత నిధులు జమ అయిన అనంతరం, ఇటీవల రెండవ విడత నిధులను కూడా తెలంగాణ ప్రభుత్వం విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా విక్రమ్ కుటుంబం తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభ్యులు నారాయణ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఇందిరమ్మ పథకం ద్వారా పేదలకు గృహ నిర్మాణం కలిసివచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుండటం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు ఎంగళి ప్రసాద్, కాంగ్రెస్ నాయకుడు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పాండురంగారెడ్డిపై సమత ప్రకాష్ ఘాటు విమర్శలు



**తుక్కుగూడ, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తుక్కుగూడలో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సమత ప్రకాష్ మాట్లాడుతూ, కప్పటి పాండురంగారెడ్డి స్వప్రయోజనాల కోసం తరచూ పార్టీలు మారడం కొత్తకాదని విమర్శించారు. పార్టీ ఇచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోకుండా, నిజాయితీగా పనిచేసే వారిని కూడా వాడుకుంటున్నారని మండిపడ్డారు. పేదలకు ఉచిత విద్య, వైద్యం, బస్సు ప్రయాణం, ?500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రజల నమ్మకమే నిజమైన గుర్తింపు అని స్పష్టం చేశారు.

## వేరుశనగలతో అమ్మవారికి వినూత్న అలంకరణ



**కరీంనగర్, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ నగరంలోని ప్రకాశం గంజిలో నివసిస్తున్న రాచర్ల రమేష్-శ్రీదేవి దంపతులు తమ ఇంట్లో గత పది సంవత్సరాలుగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాలు ఈ ఏడాది మరింత వైభవంగా కొనసాగుతున్నాయి. మూడవ రోజు సందర్భంగా దుర్గాదేవిని వేరుశనగకాయలు మరియు గింజలతో వినూత్నంగా అలంకరించడం విశేష ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా సాయంత్రం సమయంలో సుహాసినిల సమక్షంలో శ్రీ లలితా సహస్రనామ పారాయణం ఘనంగా నిర్వహించబడింది. మహిళామణులు భక్తి భావంతో పారాయణంలో పాల్గొని అమ్మవారిని స్తుతించారు. అనంతరం దేవి ప్రసాదంగా అల్పాహారం అందించబడింది. కార్యక్రమ నిర్వాహకులు రాచర్ల రమేష్-శ్రీదేవి దంపతులు మాట్లాడుతూ 'గత పది సంవత్సరాలుగా ఎవరి వద్ద విరాళాలు తీసుకోకుండా, దేవి అనుగ్రహంతోనే ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నాం. భక్తుల సందర్శన, అమ్మవారి కృపతో మా గృహం పుణ్యక్షేత్రంగా మారుతోంది" అని తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానికంగా భక్తులు అసంఖ్యాకంగా హాజరై, అమ్మవారి దర్శనం పొందడం, వినూత్న అలంకరణను చూసి ఆనందించడం జరిగింది.

## హార్టికల్చర్ యూనివర్సిటీలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**- పాల్గొన్న రైతు సంక్షేమ కమిషన్ సభ్యురాలు భవాని రెడ్డి**



**ములుగు, సెప్టెంబర్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సిద్ధిపేట జిల్లా ములుగులోని శ్రీ కొండా లక్ష్మణ్ హార్టికల్చర్ యూనివర్సిటీలో నానబియ్యం బతుకమ్మ వేడుకలు వైభవంగా జరిగాయి. వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ సభ్యురాలు భవాని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందితో కలిసి బతుకమ్మ పాటలు పాడారు. తెలంగాణ సంస్కృతికి ప్రతిరూపంగా నిలిచే బతుకమ్మ పండుగ ప్రకృతితో ముడిపడి, పువ్వులను పూజించే ప్రత్యేక ఉత్సవమని ఆమె పేర్కొన్నారు. ఈనెల 28న ఎల్బీ స్టేడియంలో 10 వేల మంది పాల్గొనే 63 ఫీట్ల బతుకమ్మతో గిన్నిస్ రికార్డు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా టూరిజం, కల్చర్‌ను ప్రోత్సహించాలన్నదే లక్ష్యమని వివరించారు.ప్రతి పల్లెలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, ప్రజా పాలనలో ప్రతి ఆడబిడ్డా పాల్గొనగలిగే వాతావరణం ఏర్పడిందని చెప్పారు. గత పదేళ్లలో ఒకే కుటుంబం ఆధిపత్యం కొనసాగిందని, బతుకమ్మ వేడుకల్లో కూడా అదే కుటుంబం కనిపించేదని వ్యాఖ్యానించారు. ఈ వేడుకల్లో యూనివర్సిటీ వీసీ రాజీ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొని తెలంగాణ సాంప్రదాయానికి అద్దం పట్టేలా ఉత్సాహంగా జరిపారు.

## నాగర్ కర్నూల్ జిల్లా నూతన అడిషనల్ ఎస్పీగా వెంకటేశ్వర్లు బాధ్యతల స్వీకారం



**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
1995 బ్యాచ్‌కు చెందిన అధికారి వెంకటేశ్వర్లు, నాగర్ కర్నూల్ జిల్లా నూతన అడిషనల్ ఎస్పీగా నియమితులై ఈరోజు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ సమక్షంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. సెప్టెంబర్ 17న ప్రభుత్వం ఆయనను ఈ పదవికి కేటాయించింది.పోలీసు శాఖలో అనుభవం కలిగిన అధికారి అయిన వెంకటేశ్వర్లు, శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజలతో సమన్వయం కలిగి పనిచేయనున్నట్లు సమాచారం. జిల్లా పోలీసు వ్యవస్థ మరింత బలోపేతం కావాలన్న ఆశయంతో ఆయన బాధ్యతలు చేపట్టారు.

## పండుగకు ముందే బకాయిలు చెల్లించాలంటూ కరీంనగర్ పోలీస్ సిబ్బంది విజ్ఞప్తి



**కరీంనగర్, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాష్ట్రంలోని ఇతర ప్రభుత్వ శాఖలకు 2018 పే రివిజన్ కమిషన్ బకాయిలు ఇప్పటికే చెల్లించినప్పటికీ, కరీంనగర్ పోలీస్ డిపార్ట్‌మెంట్ సిబ్బందికి మాత్రం ఇప్పటికీ పెండింగ్ బిల్లులు అందకపోవడం ఆవేదన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో, కరీంనగర్ జిల్లా పోలీస్ సంఘం పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకు, మంత్రి పొన్నంకి వినతిపత్రం అందజేసింది.వినతిలో ప్రధానంగా జనవరి 2024 నుండి రావలసిన సరెండర్స్, అడిషనల్ సరెండర్స్, 6 నెలల జనరల్ ప్రావిడెంట్ ఫండ్ బకాయిలు, 2023 నుండి పెండింగ్‌లో ఉన్న ట్రావెలింగ్ అలవెన్స్ బకాయిలు, అలాగే 2018 పీఆర్సీ బకాయిలు ఇతర జిల్లాలకు చెల్లించినప్పటికీ కరీంనగర్‌కు మంజూరు కాకపోవడంపై వివరంగా ప్రస్తావించారు. పోలీస్ సిబ్బంది ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను వివరిస్తూ, కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో పిల్లల ఫీజులు చెల్లించలేక ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. రానున్న దసరా పండుగను కుటుంబంతో సంతోషంగా జరుపుకునేలా, పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని కోరారు. 'ఒక తల్లిగా మా బాధను అర్థం చేసుకొని, పండుగకు ముందే బకాయిలు చెల్లించండి" అంటూ మంత్రికి విజ్ఞప్తి చేశారు. పోలీస్ సంఘం తరపున ఈ విజ్ఞప్తి ప్రభుత్వానికి స్పందన కోరుతూ, సిబ్బంది ఆశలతో నిండి ఉంది.

## చేనేత అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి : విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వేములవాడ పట్టణంలో జరిగిన చేనేత పారిశ్రామిక సహకార సంఘం ఉత్పత్తి వినియోగదారుల సంఘం లిమిటెడ్ 78వ వార్షిక, 93వ సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. గడిచిన పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదల చేయడమే కాక, లక్ష రూపాయల వరకు రుణమాఫీ, నేతన్న చేయూత, నేతన్న బీమా వంటి పథకాల బకాయిలు కూడా జమ చేస్తున్నామని పేర్కొన్నారు. వేములవాడలో ఏర్పాటు చేసిన నూలు డిపో ద్వారా 2,500 మెట్రిక్ టన్నుల నూలు దారం వంద సొసైటీలకు సరఫరా చేసినట్లు తెలిపారు.వస్త్ర పరిశ్రమలో ఆధునికతను తీసుకురావడానికి హ్యాండ్లూమ్ యూనివర్సిటీ, ఐఐహెచ్‌టి ఏర్పాటుకు కృషి జరుగుతోందని చెప్పారు. రైతుల మాదిరిగానే నేత కార్మిక కుటుంబాలకు భరోసా కల్పించేందుకు నేతన్న బీమా పథకం అమలవుతోందని, ఇందులో నమోదు అయిన కార్మికుల కుటుంబాలకు ?5 లక్షల ప్రమాద బీమా అందించబడుతోందని వివరించారు.జిల్లా పరిధిలో చేనేత సంఘాలకు పావలా వడ్డీ పథకం ద్వారా ఇప్పటివరకు 15.62 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. ఆర్థిక పరిస్థితి కష్టంగా ఉన్నా, పేదలపై పన్నుల భారం మోపకుండా ఎన్నికల హామీలను అమలు చేస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నామని పేర్కొన్నారు.

## అమ్రాబాద్‌లో రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆదేశం



**అమ్రాబాద్, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అమ్రాబాద్ మండల కేంద్రంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులు శరవేగంగా పూర్తవ్వాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కాంట్రాక్టర్‌తో పాటు రోడ్డు పంచాయతీ శాఖ అధికారులను ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా, పనుల్లో ఎలాంటి రాజీ లేకుండా నాణ్యతతో కూడిన పనులు జరగాలన్నారు.అమ్రాబాద్ తన సొంత మండలమైనందున అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొంటూ, రోడ్డు విస్తరణ పనులు ప్రజల ప్రయోజనాల కోసం నిర్దిష్ట కాలపట్టికలో పూర్తి చేయాలని సూచించారు. అభివృద్ధి పథంలో మండలాన్ని ముందుకు నడిపించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు.

## నవరాత్రి ఉత్సవాల్లో శ్రీ అన్నపూర్ణ దేవిని దర్శించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి



**మనోహరాబాద్, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలో శ్రీ భవానీ మత ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న దేవి నవరాత్రుల మూడవ రోజు ఉత్సవాల్లో, శ్రీ అన్నపూర్ణ దేవిగా అలంకరించిన అమ్మవారిని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు దర్శించుకున్నారు. భక్తి శ్రద్ధలతో అమ్మవారిని పూజించి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా మాజీ రాష్ట్ర సర్పంచ్ ఫోరమ్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రసాదం స్వీకరించారు. నవరాత్రి ఉత్సవాలు భక్తి, సేవా భావంతో కొనసాగుతున్నాయి.

## తెలకపల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్



**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి మండల పోలీస్ స్టేషన్‌లో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులు, సీడీ ఫైల్స్‌ను సమీక్షించి, అన్ని వివరాలు సక్రమంగా ఉన్నాయని తెలకపల్లి ఎస్ఐని ప్రశంసించారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్లుగా పనిచేస్తున్న కానిస్టేబుళ్లు తమ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండాలని, ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే సబ్ ఇన్‌స్పెక్టర్‌కు తెలియజేయాలని సూచించారు. పోలీస్ సిబ్బందికి అవసరమైన దిశానిర్దేశాలు ఇచ్చారు. అనంతరం స్టేషన్ ప్రాంగణంలో చెట్లను నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ డీఎస్పీ పుర్రి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అన్నపూర్ణాదేవి అవతారంలో అమ్మవారికి కుంకుమార్చన, చెప్పన్ భోగ్



**సైనిక్‌పురి, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వినోభా నగర్‌లోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి దేవాలయ మండపంలో అమ్మవారు అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన కుంకుమార్చన, చెప్పన్ భోగ్ నైవేద్య కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. పూజా కార్యక్రమం భక్తి, శ్రద్ధలతో సాగి, ఆలయ పరిసరాలు ఆధ్యాత్మికతతో నిండిపోయాయి.

## దుర్గామాత ఆశీస్సులతో ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించిన మంత్రి వివేక్

**చెన్నూర్, సెప్టెంబర్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మంచిర్యాల జిల్లా చెన్నూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వెనుక ఉన్న దుర్గామాత ఆలయంలో నవరాత్రి సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. భక్తి శ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని, ప్రజల సంక్షేమం కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మంత్రిని శాలువాతో ఘనంగా సత్కరించారు. చెన్నూర్ నియోజకవర్గ ప్రజలు సహా రాష్ట్ర ప్రజలంతా సుఖశాంతులతో, సుభిక్షంగా ఉండాలని దుర్గామాత ఆశీస్సులు అందాలని మంత్రి ఆకాంక్షించారు.



# కలకలలాడుతున్న మహిళా ప్రాంగణాలు

### కోటి మహిళలకు కోటీశ్వరుల లక్ష్యం



**కరీంనగర్, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** గత ప్రభుత్వ పాలనలో శిథిలావస్థకు చేరిన మహిళా ప్రాంగణాలు, ఇప్పుడు స్వయం ఉపాధి శిక్షణలతో కళకళలాడుతున్నాయని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీలోని దుర్గాబాయి దేశ్ముఖ్ మహిళా, శిశు వికాస కేంద్రంలో బ్యూటీషియన్, టైలరింగ్, జ్యూట్ బ్యాగ్, ఆటో డ్రైవింగ్ శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. పోషణ మాస ఉత్సవం, బతుకమ్మ వేడుకల్లో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ, రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలన్నదే ముఖ్యమంత్రి సంకల్పమని తెలిపారు. మహిళల స్వయం ఉపాధి కోసం ఇప్పటికే 27 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించామని, పది శిథిల మహిళా ప్రాంగణాల పునరుద్ధరణకు 10 కోట్లు కేటాయించామని వివరించారు. మహిళా సంఘాలు వ్యాపార రంగాల్లో విజయవంతంగా అడుగులు వేస్తున్నాయని, నారాయణపేట మహిళా



సంఘం సభ్యులు పెట్రోల్ బంకు ఏర్పాటు చేసి ఆరు నెలల్లో 13 లక్షల ఆదాయం సాధించారని గుర్తు చేశారు. సోలార్ ప్లాంట్లు, ఆటోలు, బస్సుల కొనుగోలు కోసం కూడా బడ్డీలేని రుణాలు అందిస్తున్నామని, మహిళలు వీటిని సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదుగుతున్నారని తెలిపారు. ప్రతి మహిళా సంఘంలో చేరి ప్రభుత్వం అందించే వనరులను వినియోగించుకోవాలని సూచించారు. స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలతో పాటు 10 లక్షల ప్రమాద బీమా, 2 లక్షల లోన్ బీమా కూడా అందిస్తున్నామని తెలిపారు. మహిళా సంఘం అంటే భరోసా, తోటి సభ్యుల మద్దతుతో కష్టసుఖాల్లో నిలిచే బంధం అని పేర్కొన్నారు. జిల్లాలో ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తూ అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కలెక్టర్, పోలీస్ కమిషనర్లను అభినందించిన మంత్రి, అభివృద్ధికి ప్రజల నుంచి సలహాలు రావాలని ఆకాంక్షించారు.

## అమ్మవారి దీవెనలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలన్న పుట్ట మధూకర్



**కమాన్‌పూర్, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** దేవి శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా కమాన్‌పూర్ మండలం పేరపల్లి గ్రామంలో ప్రతిష్ఠించిన దుర్గామాతను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించారు. అమ్మవారి దీవెనలతో ప్రజలు సంతోషంగా, సుభిక్షంగా జీవించాలని ఆకాంక్షించిన ఆయనకు నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. శ్రద్ధ, భక్తితో సాగిన ఈ కార్యక్రమంలో స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అపోలో వొకేషనల్ జూనియర్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు




**హుస్నాబాద్, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** హుస్నాబాద్ నియోజకవర్గంలోని శ్రీ అపోలో వొకేషనల్ జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు తమ గ్రామాల పరిసర ప్రాంతాల నుంచి తెచ్చిన రంగు రంగుల పువ్వులతో బతుకమ్మలను అలంకరించి, తొమ్మిది రోజుల బతుకమ్మ ఆటలో ప్రతి రోజుకు ప్రత్యేకంగా పిలిచే బతుకమ్మల పేర్లు, అలంకరణలు, ప్రసాదాల విశిష్టతను అందరికీ వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ గణేష్ వేముల మాట్లాడుతూ, "ప్రపంచంలో పూలతో దేవతలను పూజించే సంప్రదాయం ఉన్నా, పూలనే దేవతలుగా పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణలో మాత్రమే ఉంది. ఈ సంప్రదాయాన్ని విద్యార్థులు తెలుసుకొని భవితరాలకు అందించాలి" అని సూచించారు. కళాశాల అధ్యాపక బృందం రాజేంద్రప్రసాద్, సమత, మానస, సుప్రియ, మాధురి, అధ్యాపకేతర బృందం అరుణతో పాటు పలువురు పాల్గొని వేడుకలను మరింత ఉత్సాహభరితంగా నిర్వహించారు. పూల పరిమళాలతో కళాశాల ఆవరణ ఆధ్యాత్మికతతో నిండిపోయింది.

## కిరాణం & జనరల్ మర్చంట్ సంక్షేమ సంఘం తరపున కేంద్ర హోం సహాయ మంత్రికి విన్నపం



**కరీంనగర్, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ ఉమ్మడి జిల్లా కిరాణం & జనరల్ మర్చంట్ సంక్షేమ సంఘం తరపున కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కు విన్నపం అందజేశారు. సంఘం భవన నిర్మాణం కోసం మాజీ మంత్రి గంగుల కమలాకర్ ఇప్పటికే 330 గజాల స్థలాన్ని కేటాయించారని పేర్కొంటూ, నిర్మాణానికి అవసరమైన 50 లక్షల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయవలసిందిగా కోరారు. ఇటీవల జీఎస్టీ ధరలు తగ్గించినందుకు మంత్రి బండి సంజయ్‌కు సంఘం తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ విన్నపాన్ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎలగందుల మునీందర్ నేతృత్వంలో సమర్పించారు.

## సింగరేణి బదిలీ కార్మికులకు క్రమబద్ధీకరణ శుభవార్త



**రామగుండం, సెప్టెంబర్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్లుగా సేవలందిస్తున్న కార్మికులకు క్రమబద్ధీకరణ రూపంలో శుభవార్త అందింది. 2024 డిసెంబర్ 31లోగా సంవత్సరకాల సేవ పూర్తి చేసిన, భూగర్భ గనుల్లో 190 మస్టర్లు లేదా ఓపెన్ కాస్ట్ గనుల్లో 240 మస్టర్లు పూర్తి చేసిన 258 మంది బదిలీ కార్మికులను జనరల్ అసిస్టెంట్ కేటగిరి–1గా ప్రమోట్ చేయాలని యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయం వెనుక ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కృషి కీలకంగా నిలిచింది. సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్, డైరెక్టర్ (పర్సనల్) గౌతమ్ పొట్రు తదితరులను పలుమార్లు కలుసుకుని, బదిలీ కార్మికుల సమస్యను పరిష్కరించేందుకు నిరంతరంగా ప్రయత్నించారు. ఫలితంగా జనరల్ మేనేజర్ (పర్సనల్), ఐఆర్ %డ% పిఎం ద్వారా అన్ని ఏరియాలకు సర్క్యులర్ జారీ చేయబడింది. ఈ క్రమబద్ధీకరణతో బదిలీ కార్మికుల జీవితాల్లో స్థిరత్వం, భద్రత కలుగుతుందని కార్మిక వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. సింగరేణి సంస్థలో సేవలందిస్తున్న కార్మికులకు ఇది న్యాయమైన గుర్తింపు అని భావిస్తున్నారు.

## తెలంగాణకు నిధులు తేవడంలో విఫలమైన కేంద్ర మంత్రులు రాజీనామా చేయాలి

### -సీపీఎం




**కరీంనగర్, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణకు రావలసిన నిధులు, యూరియా సరఫరాలో విఫలమైన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ రాజీనామా చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పేరుతో పేదలపై భారాన్ని మోపుతూ, కార్పొరేట్ సంస్థలకు లాభాలు కల్పిస్తోందని విమర్శించారు.కరీంనగర్ జిల్లాకు అవసరమైన 45 వేల మెట్రిక్ టన్నుల యూరియాలో ఇప్పటివరకు కేవలం 30 వేల టన్నులు మాత్రమే వచ్చాయని, రైతులు నష్టపోతున్నారని జిల్లా కార్యదర్శి మిల్కూరు వాసుదేవ రెడ్డి తెలిపారు. కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ ఏ సమస్యకూ పరిష్కారం చూపలేకపోయారని విమర్శించారు.ఈ సమావేశంలో సీపీఎం నేతలు జి. బీమా సాహెబ్, సుంకరి సంపత్, ఎడ్ల రమేష్, కె. నాగమణి, డి. నరేష్ పటేల్, పుల్లెల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఆడుతున్న మహిళలపై దాడి

### నిందితుడు అరెస్ట్



**కొత్తపల్లి, సెప్టెంబర్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
శాంతినగర్‌లో బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలపై బండరాళ్లతో దాడి చేసిన ఘటనలో నిందితుడు షేక్ సజ్జును కొత్తపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. సెప్టెంబర్ 21న రాత్రి 9 గంటల సమయంలో ప్రైమరీ స్కూల్ గ్రౌండ్‌లో మహిళలు బతుకమ్మ ఆడుతుండగా, అదే ప్రాంతానికి చెందిన షేక్ సజ్జు అప్రతిహతంగా దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో కాసారపు లక్ష్మి, మధు రెడ్డి, ఎల్లమ్మ, మొగిలి అకిరానందులకు గాయాలయ్యాయి. బాధితురాలు లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, నిందితుడిని కోర్టుకు తరలించినట్లు ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ తెలిపారు. భవిష్యత్తులో చట్టవిరుద్ధంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పేదల కళ్లలో ఆనందం చూడటమే లక్ష్యం

### – ఎమ్మెల్యే విజయరమణ రావు



**పెద్దపల్లి, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పెద్దపల్లి మండలం అందుగులపల్లి, దేవునిపల్లి గ్రామాల్లో 28 లక్షల నిధులతో డ్రైనేజీలు, సిసి రోడ్లకు శంకుస్థాపనలతో పాటు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు, పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఇల్లు, రేషన్ కార్డులు ఇవ్వకుండా పేదలను వంచించారని విమర్శించారు.సుల్తానాబాద్‌లో 96 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఆయన, ఉచిత కరెంటు, ఆర్టీసీ ప్రయాణం, రుణమాఫీ, ఆరోగ్యశ్రీ, బియ్యం, బోనస్, ఇసుక పంపిణీ వంటి పథకాలు ప్రజల ముంగిటకు తీసుకువచ్చామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమాల్లో ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిఫా సిల్వర్ జూబ్లీ వేడుకల్లో కోలగని శ్రీనివాస్‌కు అవార్డు




**కరీంనగర్, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన నిఫా సిల్వర్ జూబ్లీ వేడుకల్లో, రక్తదాన శిబిరాల నిర్వహణలో విశేష సేవలందించిన నిఫా రాష్ట్ర సెక్రటరీ కోలగని శ్రీనివాస్‌కు అవార్డు లభించింది. “రక్తదానం మహత్తర సేవ, అందులో భాగస్వామ్యం కావడం గర్వకారణం” అని ఆయన పేర్కొన్నారు.

## 12 ఏళ్ల సమస్యకు ప్రజావాణితో పరిష్కారం



**వనపర్తి,సెప్టెంబర్ 24( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
శ్రీరంగాపూర్ మండలం నాగరాల గ్రామానికి చెందిన గుంటి బాలక్రిష్ణ నివాస స్థల పట్టా కోసం 12 సంవత్సరాలుగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగినా ఫలితం దక్కలేదు. గ్రామ నాయకులు సహకరించకపోవడంతో సమస్య ఇంకా కొనసాగుతూనే ఉంది.తన సమస్యను పరిష్కరించుకోవడానికి చివరి ప్రయత్నంగా మహాత్మ జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివరణ ఇచ్చిన బాలక్రిష్ణ గారి సమస్యపై ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ప్రత్యేక చొరవతో నివాస స్థల పట్టా మంజూరైంది. తన 12 ఏళ్ల సమస్యకు పరిష్కారం లభించిన సందర్భంగా గుంటి బాలక్రిష్ణ గారు డాక్టర్ చిన్నారెడ్డిని శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ పాల్గొన్నారు.

## పెండింగ్ కేసులపై సమీక్ష

**హుస్నాబాద్, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
హుస్నాబాద్ డివిజన్ పోలీస్ అధికారులతో కమిషనర్ డాక్టర్ బి. అనురాధ సమీక్ష సమావేశం నిర్వహించారు. 2024, 2025లో పెండింగ్ ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులపై విచారణ వేగవంతం చేయాలని, నిందితుల అరెస్టులో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫోక్సో, ఎస్సీ/ఎస్టీ కేసుల్లో 60 రోజుల్లో చార్జిషీట్ దాఖలు చేయాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. డయల్ 100 కాల్స్‌కు తక్షణ స్పందన, రాత్రి బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ గస్తీలు, ఎన్బీడబ్ల్యూలు త్వరగా ఎగ్జిక్యూట్ చేయాలని సూచించారు. సీసీటీఎన్ఎస్ ఎంట్రీలు ప్రతిరోజూ పూర్తి చేయాలని, రౌడీల కదలికలపై నిఘా పెట్టాలని కమిషనర్ తెలిపారు.సమీక్షలో అడిషనల్ డీసీపీ కుశాల్కర్, ఏసీపీ సదానందం, సీఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయి కబడ్డీ పోటీల్లో విద్యారణ్య విద్యార్థులకు ద్వితీయ స్థానం




**జమ్మికుంట, సెప్టెంబర్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
విద్యా భారతి ఆధ్వర్యంలో మూడు రాష్ట్రాల్లో జరిగిన కబడ్డీ పోటీల్లో కేశవపురం-జమ్మికుంట విద్యారణ్య ఆవాస విద్యాలయ విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించారు. ప్రధానాచార్యులు పోలసాని సుధాకర్ రావు, ఆచారి పోతన శ్రీకాంత్ తదితరులు విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

## రైతు ద్రోహి కాంగ్రెస్

### - ప్రజా ద్రోహి బీజేపీ : కేటీఆర్ విమర్శలు




**హైదరాబాద్, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాష్ట్రంలో రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్, సామాన్యుడిని నష్టపెట్టుతున్న బీజేపీ ప్రభుత్వాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. యూరియా కోసం ఆందోళన చేసిన రైతులపై పోలీసుల థర్డ్ డిగ్రీ దాడులు, జీఎస్టీ పేరుతో రూ.15 లక్షల కోట్లు దోచుకున్న కేంద్రం, మేడిగడ్డను పట్టించుకోని రేవంత్ అన్నీ ప్రజా ద్రోహ చర్యలేనని మండిపడ్డారు.తెలంగాణ భవన్‌లో కరీంనగర్‌కు చెందిన డాక్టర్ రోహిత్ రెడ్డి, గౌతమి రెడ్డి దంపతులు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా జరిగిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ, “కేసీఆర్ ఉన్నప్పుడు కరెంటు, నీళ్లు, యూరియా అందుబాటులో ఉండేవి. కాంగ్రెస్ రాగానే కరువు వచ్చింది. ప్రజలు మళ్లీ కేసీఆర్‌ను సీఎం చేయాలి” అని పిలుపునిచ్చారు.

## నరేంద్ర మోడీ పుట్టినరోజు...
## గ్రామ పంచాయతి సిబ్బందికి నూతన వస్త్రాలు పంపిణి !!



**యాచారం సెప్టెంబర్ 24 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
విజయదశమి పురుస్కరించుకుని యాచారం గ్రామ పంచాయతీ కార్మికులకు గత కొన్ని సంవత్సరాలగా గ్రామ పంచాయతీ సిబ్బందికి నూతన వస్త్రాలను పంపిణీ చేస్తున్న బిజెపి రాష్ట్ర కార్యదర్శి కొప్పు బాష, మాజి ఎంపీపీ కొప్పు సుకన్య బాష దంపతులు . నరేంద్ర మోడీ పుట్టినరోజు నుండి ప్రతి రోజు చేస్తున్న వివిధ కార్యక్రమలలో భాగంగా విజయదశమి సందర్భంగా యాచారం గ్రామ పంచాయతీ సిబ్బందికి నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ముందుస్తుగా విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సంధ్బంగా వారు మాట్లాడుతూ... ముఖ్యంగా పండుగల సమయంలో ప్రజలు ఆనందంగా జరుపుకుంటారు. కార్మికులు కూడా పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఈ దుస్తులను బహుమతి. గ్రామ పారిశుధ్యం కోసం నిరంతరం కృషి చేస్తున్నకార్మికులకు తమ వంతు సాయంగా నూతన దుస్తులను పంపిణీ చేశామన్నారు. మీ వల్లనే గ్రామ పరిసరాల శుభ్రంగా ఉన్నాయని మీకు ఏ అవసరం వచ్చిన అందుబాటులో ఉంటామని అన్నారు . ఈకార్యక్రమం లో యాచర బిజెపి మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్, మాజి ఉపసర్పంచ్ గొల్లపల్లి లలితా జంగయ్య గౌడ్, మాజి వార్డ్ సభ్యులు బూతరాజు నాగరాజు బిజెపి సీనియర్ నాయకులు నారిమల్ల రమేష్, పాండు చారీ తదితరులు ఉన్నారు

## శివ కేశవ కళ్యాణంలో ం పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు



**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో జరిగిన శివ కేశవ కళ్యాణ మహోత్సవంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు సన్మానం చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రూపురేఖలు మారనున్న పెబ్బేరు పట్టణం

### ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ




**పెబ్బేరు,సెప్టెంబర్ 24 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
పెబ్బేరు పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి భారీగా నిధులు కేటాయించింది. జీవో ఆర్టీ నం.254 ప్రకారం పట్టణ అభివృద్ధి పనుల కోసం 15 కోట్ల రూపాయలు మంజూరు చేయబడినట్లు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. ఈ నిధుల మంజూరీకి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఇంచార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి కి కృతజ్ఞతలు తెలిపారు.

**ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ**
“పెబ్బేరు పట్టణం రూపురేఖలు మారనున్నాయి. సీసీ రోడ్ల బలోపేతం, డ్రైనేజీ వ్యవస్థ, పార్కుల నిర్మాణం, కూడళ్ల అభివృద్ధి వంటి పనులకు ఈ నిధులు వినియోగించబడతాయి. పట్టణాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే మా లక్ష్యం” అని తెలిపారు.

# ఏసీపీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కమిషనర్ గౌస్ ఆలం



**కరీంనగర్, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ బుధవారం టౌన్ డివిజన్ ఏసీపీ కార్యాలయాన్ని తనిఖీ చేసి పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించారు. రౌడీ, హిస్టరీ షీటర్లపై నిఘా, సైబర్ నేరాలపై అవగాహన, రోడ్డు ప్రమాదాల నివారణ, అక్రమ రవాణాలపై చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏసీపీ వెంకటస్వామి, ఇన్స్పెక్టర్లు రామ్ చందర్, సృజన్ రెడ్డి, జాన్ రెడ్డి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# ఆంధత్వ నివారణకు లయన్స్ రేకుర్తి దవాఖాన సేవా కార్యక్రమం




**కరీంనగర్, సెప్టెంబర్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
చెన్నూర్ పరిసర గ్రామాల్లో నిర్వహించిన ఉచిత కంటి క్యాంప్ ద్వారా ఎంపికైన 49 మంది బీదవారికి లయన్స్ రేకుర్తి కంటి దవాఖానలో ఉచిత క్యాటరాక్ట్ శస్త్రచికిత్సలు నిర్వహించారు. రవాణా, మందులు, అద్దాలు, భోజన సదుపాయాలు అందించి వైస్ చైర్మన్ లయన్ చిదుర సురేష్ ఆధ్వర్యంలో వారిని స్వగ్రామాలకు పంపించారు.

# హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**కరీంనగర్, సెప్టెంబర్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
29వ డివిజన్‌లో హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడు చందా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో గుండె స్కానింగ్, బీపీ, ఈసీజీ, షుగర్ పరీక్షలతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మునిసిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ప్రారంభించిన ఈ శిబిరంలో 850 మంది పేషెంట్లు సేవలు పొందారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, వైద్యులు పాల్గొన్నారు.



వారాహి త్రిశక్తి క్షేత్రంలో ఏర్పాటుచేసిన చండీహెూమం లో పాల్గొన్న మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు

# రాజీవ్ యువ వికాస్ పథకం అమలులో విఫలమైందని డివైఎఫ్ఐ విమర్శ



**కరీంనగర్, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాజీవ్ యువ వికాస్ పథకం అమలు, నిరుద్యోగ భృతి, ఉద్యోగ భర్తీలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. తిరుపతి మండిపడ్డారు. 16 లక్షల దరఖాస్తులు, రూ.6000 కోట్ల కేటాయింపు ఉన్నా, ఎంపిక ప్రక్రియ లేకుండా యువత జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేయాలని, హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# టెట్ సమస్యపై కేంద్ర మంత్రికి తపస్ విజ్ఞప్తి



**కరీంనగర్, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ తప్పనిసరి చేసిన సుప్రీంకోర్టు తీర్పుపై ఆందోళన వ్యక్తం చేస్తూ, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నేతలు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ అంజిరెడ్డిని కలిసి సమస్య పరిష్కారానికి కేంద్ర విద్యాశాఖ మంత్రి ద్వారా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 2010కి ముందు నియమితులైన ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు కల్పించాలని, రివ్యూ పిటిషన్ లేదా చట్ట సవరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమంతరావు, నవాత్ సురేష్, నరేందర్ రావు, రాజశేఖర్ తిరుపతి, వెంకట రమణారావు, సుభాషి భాస్కర్, రాజేశ్వర్, సునీల్ రెడ్డి, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# కౌమారీ అలంకరణలో దర్శనమిచ్చిన దుర్గాభవానీ అమ్మవారు





**కరీంనగర్, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నగునూర్ పరివార సమేత శ్రీ దుర్గాభవానీ ఆలయంలో శరన్నవరాత్రుల మూడవ రోజున అమ్మవారు కౌమారీ అలంకరణలో నెమలి వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ప్రధానార్చకులు పవనకష్ణ శర్మ విశేష హారతులు సమర్పించారు. చతుష్షష్ట్యుపచార పూజ, చండీహెూమం, కన్యాసువాసినీ పూజలు నిర్వహించగా, భక్తులు చీరేసారే, ఒడిబియ్యం మొక్కులతో అమ్మవారిని పూజించారు. మహిళలు బతుకమ్మ ఆటలతో ఆలయ ప్రాంగణాన్ని అలంకరించారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మన్ వంగల లక్ష్మన్, కమిటీ బాధ్యులు వేములవాడ ద్రోణాచారి, నీరుమల్ల తిరుపతి, రాచమల్ల ప్రసాద్, పల్లెర్ల శ్రీనివాస్, తౌడుపునూరి వేణుగోపాల్, చీకటిమల్ల అశోక్ కుమార్, పడకంటి వినోద్, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మూడవ రోజు గాయత్రీదేవిగా దుర్గమ్మ దర్శనం..



**యాచారం ,సెప్టెంబర్ 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాలు.. దుర్గమ్మ అమ్మవారు మూడవ రోజు గాయాత్రిదేవిగా అభయప్రదానం చేస్తున్నారు. సకల మంత్రాలకు మూలమైన గాయత్రి శక్తిగా దర్శనమిస్తున్న అమ్మవారికి మొక్కులు చెల్లించుకునేందుకు... మేడిపల్లి హనుమాన్ దేవాలయం వద్ద ప్రతిష్టించి దుర్గ మాత కు మేడిపల్లి నక్కర్త గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ధర్మపత్ని స్వప్న కుటుంబ సభ్యుల తో కలిసి దుర్గామాత కి ప్రత్యేక పూజలు వేద పండితులు ప్రవీణ్ కుమార్ శర్మ ద్వారా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ... సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్టు తెలిపారు . గాయత్రీమాతను దర్శించుకోవడం వల్ల సకల మంత్ర సిద్ధి ఫలాన్ని పొందుతారని పురోహితులు వేదపండితులు ప్రవీణ్ కుమార్ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమం గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# ఎమ్మెల్యే కవ్వంపల్లిని సన్మానించిన బీజేపీ నేతలు



**కరీంనగర్, సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గన్నేరువరం మండల ప్రజల రవాణా సమస్య పరిష్కారానికి మానేరు వాగుపై వంతెన నిర్మాణానికి కృషిచేసిన మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను బీజేపీ నేతలు పుల్లెల పవన్ కుమార్, సొల్లు అజయ్ వర్మలు మహాశక్తి దేవాలయంలో సన్మానించారు. రూ.77 కోట్ల నిధులు కేంద్ర మంత్రి బండి సంజయ్ ద్వారా సాధించి వంతెనకు మోక్షం కల్పించారని తెలిపారు. అభివృద్ధి కోసం పార్టీ భేదాలు పక్కనపెట్టి కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

# ఆన్‌లైన్‌లో ఓటు తొలగింపునకు ఆధార్ లింక్డ్ మొబైల్ నంబర్ తప్పనిసరి!

## నిబంధనలు సవరించిన ఈసీ

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ) తన పోర్టల్‌లో ఈ-సైన్(సంతకం) అనే కొత్త ఫీచర్‌ని ప్రారంభించింది. ఇక ఓటర్ల జాబితాలో పేర్లను చేర్చాలన్నా లేక తొలగించాలన్నా ఆధార్-ముడిపడిన ధ్రువీకరణను ఈసీ తప్పనిసరి చేసింది. ఇదివరకు దరఖాస్తుదారులు తమ గుర్తింపును ధ్రువీకరించుకోవలసిన అవసరం లేకుండా తమ ఓటరు ఫొటో గుర్తింపు కార్డు(ఎపిక్)కు జతచేసిన మొబైల్ నంబర్‌ను ఉపయోగిస్తూ దరఖాస్తు ఫారాలను సమర్పించేవారు. ఈ కొత్త చర్య వల్ల ఓటరు ఐడీలో ఉన్న పేరు ఆధార్ కార్డులో ఉన్న పేరుతో




సరిపోలడంతోపాటు ఆధార్‌కు జతచేసిన మొబైల్ నంబర్‌ను ఉపయోగిస్తేనే దరఖాస్తుదారుని ఫారం పరిశీలనకు నోచుకుంటుంది. ఫారం 6(ఓటరు రిజిస్ట్రేషన్), ఫారం 7(చేర్పు/తొలగింపుపై అభ్యంతరం), ఫారం 8(సవరణ) దాఖలు చేసే దరఖాస్తుదారులకు ఇక నుంచి ఈ ధ్రువీకరణ తప్పనిసరి అవుతుంది.

**ఈసీపై రాహుల్ విమర్శలు**
ఇందుకు సంబంధించిన వివరాలను సోషల్ మీడియాలో షేర్ చేసిన కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్‌పై విమర్శలు గుప్పించారు. మీరు దొంగతనం చేస్తుండగా మేము పట్టుకున్న తర్వాతే మీరు తాళం వేస్తున్నారని ఆయన జ్ఞానేశ్ కుమార్‌ని ఉద్దేశించి ఎద్దేవా చేశారు. మేము దొంగలను కూడా పట్టుకుంటామని, సీఐడీకి సాక్ష్యాలు ఎప్పుడు అందచేస్తారో చెప్పండని ఆయన సీఈసీని ప్రశ్నించారు. అనేక రాష్ట్రాలలో వ్యవస్థలను దుర్వినియోగం చేసి ఓటర్ల జాబితాలో చేర్పులు, తొలగింపులు అక్రమంగా జరిగాయని ఇటీవల రాహుల్ పదేపదే ఆరోపించారు.

# అసెంబ్లీ ఎన్నికల వేళ బీహార్‌పై వరాల జల్లు..!

**న్యూఢిల్లీ సెప్టెంబర్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఏ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగితే ఆ రాష్ట్రంలో ఓట్ల కోసం వరాలు కురిపించడం కేంద్రంలోని నరేంద్రమోదీ సర్కారుకు రివాజుగా మారింది. ఇప్పుడు బీహార్ అసెంబ్లీ ఎన్నికలవేళ కూడా కేంద్రం అదే సాంప్రదాయాన్ని కొనసాగించింది. ఆ రాష్ట్రంలో సుమారు రూ.6 వేల కోట్ల విలువైన రైల్వే, రహదారి అభివృద్ధి ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలో ఈ నిర్ణయాలు తీసుకున్నారు. వాటికి సంబంధించిన వివరాలను కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు.రైల్వేకు



సంబంధించి బీహార్‌లో రూ.2,192 కోట్లతో భక్తియార్‌పుర్-రాజ్‌గిర్-తిలయ్యా డబ్లింగ్ పనులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇక సాహెబ్‌గంజ్-అరెరాజ్-బెతియా మధ్య రూ.3,822 కోట్లతో 78.9 కిలోమీటర్ల నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణానికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుతో రాజధాని పట్నా-బెతియా మధ్య కనెక్టివిటీ మెరుగు పడుతుందని పేర్కొంది.

వీటితోపాటు దేశీయ నౌకా నిర్మాణం, సముద్ర రంగాల పునరుజ్జీవనానికి కేంద్రం ఆమోదం తెలిపింది. ఇందుకోసం రూ.69,725 కోట్ల ప్యాకేజీకి ఆమోదం తెలిపింది.దేశవ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైద్య కళాశాలలను బలోపేతం చేయడంలో భాగంగా కేంద్ర కేబినెట్ మరో నిర్ణయం తీసుకుంది. కొత్తగా 5 వేల పీజీ సీట్లకు ఆమోదం తెలిపింది. వీటితోపాటు కేంద్ర ప్రాయోజిత కార్యక్రమం (CSS) మూడో ఫేజ్ కింద 2028-29 నాటికి ఇప్పటికే ఉన్న ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 5,023 ఎంబీబీఎస్ సీట్లను పెంచాలని నిర్ణయించింది.